

## యాదాద్రి దేవస్థానం ఈవోగా జె. భవాని శంకర్ నియామకం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : గవర్నర్ కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న జె. భవాని శంకర్ (నాన్‌కేడర్)ను యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం

2వ పేజీలో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 18, జనవరి 2026 16 పేజీలు










2 లో..

# ఖరారైన.. రిజర్వేషన్లు

- చైర్ పర్సన్ల రిజర్వేషన్లు సైతం ఖరారు
- ఫోటో ఓటర్ జాబితాలు విడుదల
- ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాలు విడుదల
- రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం
- మున్సిపల్ పోరుకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వము రంగం సిద్ధం చేస్తుంది. ఇప్పటికే ఓటర్ల ముసాయిదా జాబితాలను విడుదల చేశారు. ఫోటో ఓటర్ జాబితాలను సైతం ఈనెల 16న ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క ప్రక్రియను పూర్తిచేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. మహిళా వార్డుల రిజర్వేషన్లు ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో కలెక్టర్లు వివిధ రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను ఖరారు చేశారు.

ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మహిళలు, ఎస్సీ, ఎస్టి, బిసి వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించారు. నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా మారుస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. దీంతో నల్లగొండ జిల్లాలో ఏడు మున్సిపాలిటీలు, సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సమాయత్తమవుతుంది. రెండు రోజుల్లో మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతుంది.

## పాఠశాల విధుల బాటలో..
# మృత్యు వేట..





### ఎన్ హెచ్ 365పై కారు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయురాళ్ల మృతి

జాజిరెడ్డిగూడెం, జనవరి 17 (ప్రభాతవార్త): జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి 365పై శనివారం ఉదయం 8 గంటల 20 నిమిషాల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళా ఉపాధ్యాయురాళ్లు మృతి చెందగా, మరో ఇద్దరు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. నల్గొండ పట్టణానికి చెందిన ఉపా ధ్యాయులు ప్రతిరోజూ తుంగతుర్తి మం దలంలోని ప్రభుత్వ పాఠ శాలలకు విధులకు రాకపోకలు నిర్వహిస్తూ ఉండగా, సంక్రాంతి సెలవులు ముగిసి పాఠశాలలు

2వ పేజీలో..

# ఉత్కంఠకు తెర

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నెలల తరబడి కొనసాగుతున్న రిజర్వేషన్ల ఉత్కంఠకు జిల్లా యంత్రాంగం తెరదించింది. ఆరు మున్సిపాలిటీల్లో వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించి రొటేషన్ విధానంలో రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రకటించడంతో ఆశావాహుల్లో నెలకొన్న సందిగ్ధత తొలగింది. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రకటనలో కలెక్టర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలు, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, గత ఎన్నికల రిజర్వేషన్ కేటాయింపులను పరిగణనలోకి తీసుకొని పూర్తిగా పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిపారు. ఆరు మున్సిపాలిటీల్లో ఐదు స్థానాలు మహిళలకు రిజర్వు చేయగా, ఒక స్థానం మాత్రమే జనరల్ కేటగిరీకి కేటాయించినట్లు వివరించారు. ఇందులో యాదగిరిగుట్ట జనరల్ మహిళ, ఆలేరు బీసీ మహిళ, చౌటుప్పల్ జనరల్ మహిళ, భువనగిరి జనరల్ మహిళ, మోత్కూరు ఎస్సీ మహిళకు రిజర్వేషన్లను కేటాయించారు.




2 లో..

- ఆశావాహులకు తొలగిన రిజర్వేషన్ల టెన్షన్
- ఆరు మున్సిపాలిటీ స్థానాల్లో ఐదు స్థానాలు మహిళలకు రిజర్వు, ఒక స్థానం జనరల్
- వార్డుల వారీగా రొటేషన్ విధానంలో రిజర్వేషన్లను ప్రకటించిన జిల్లా కలెక్టర్

## ఖరారైన రిజర్వేషన్లు

### (మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలోనే రిజర్వేషన్లను ప్రకటించడంతో షెడ్యూలు వస్తుందని స్పష్టం అవుతుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఆదేశించిన సంగతి తెలిసిందే. మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఏ కేటగిరికి ఎన్ని వార్డులు ఎన్ని డివిజన్లు అనే వివరాలను వెల్లడించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీలకు వార్డులు, డివిజన్లు ఖరారు చేశారు. బీసీలకు డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా వార్డులు ,డివిజన్లు ఖరారు చేశారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల అయిన కొన్ని గంటల తర్వాత ప్రభుత్వము రిజర్వేషన్లను ప్రకటించింది. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ మహిళకు కేటాయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీల విషయానికి వస్తే చైర్ పర్సన్స్ స్థానాల రిజర్వేషన్లను కూడా ప్రకటించారు. నందికొండ ఎస్సీ జనరల్, మోత్కూర్ ఎస్సీ మహిళా, ఆలేరు బీసీ మహిళ, దేవరకొండ బీసీ మహిళ, హాలియా జనరల్, నకిరేకల్ జనరల్, మిర్యాలగూడ జనరల్ మహిళ, చిట్యాల జనరల్ మహిళ, నేరేడుచర్ల జనరల్, యాదగిరిగుట్ట జనరల్ మహిళ, సూర్యాపేట జనరల్, తిరుమలగిరి జనరల్, కోదాడ జనరల్ మహిళ, హుజూర్నగర్ బీసీ జనరల్, చండూరు జనరల్, భువనగిరి జనరల్ మహిళ, చౌటుప్పల్ జనరల్ మహిళకు చైర్మన్ ల స్థానాలను రిజర్వేషన్ చేస్తూ ప్రకటించారు. నల్లగొండ కార్పొరేషన్ లో 48 వార్డులు ఉండగా ఎస్టీ జనరల్ కు ఒకటి, ఎస్సీ జనరల్ కు నాలుగు కేటాయించారు. అదేవిధంగా ఎస్సీ మహిళ 3, బీసీ జనరల్ 8, జనరల్ మహిళ 13, అన్ రిజర్వుడ్ కు11 కేటాయించారు. నల్లగొండ జిల్లాలోని చండూరు మున్సిపాలిటీలో 10 వార్డులకు, చిట్యాల మున్సిపాలిటీలో 12 వార్డులకు, దేవరకొండ మున్సిపాలిటీలో 20 వార్డులకు, హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులకు, మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులకు, నకిరేకల్ మున్సిపాలిటీలో 20 వార్డులకు, నందికొండ మున్సిపాలిటీలో 12 వార్డులకు, సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ మున్సిపాలిటీలో 28 వార్డులకు, కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులకు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులకు, సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులకు, తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో ఇక ఏ క్షణానైనా షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. నేడు మేడారంలో మంత్రి మండలి సమావేశం జరగనుంది. అందులో ఎన్నికల తేదీలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వము ఆమోదించిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రకటించారు. ఈనెల 1న మున్సిపాలిటీల వారిగా ప్రకటించిన ఓటర్ల ముసాయిదా జాబితాలపై ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలలో అభ్యంతరాలు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి సవరించారు. కొన్ని అభ్యంతరాలను తిరస్కరించారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను కలుపుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలలో 6,68,437 మంది ఓటర్లు నమోదయ్యారు. పురుషులు 3,23,647 మంది, మహిళలు 3,44,661 మంది ట్రాన్స్ జెండర్ లు 129 మంది నమోదయ్యారు. ఈనెల 16న ఫోటో ఓటర్ జాబితాలను విడుదల చేశారు. మున్సిపల్ కార్యాలయాలతో పాటు కలెక్టరేట్, ఆర్డీవో, తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూస్తే నల్లగొండలోని మున్సిపాలిటీల పరిధిలో ఎక్కువ ఓటర్లు నమోదయ్యారు. నల్లగొండలో నకిరేకల్ మినహా మిగతా ఏడు మున్సిపాలిటీలలో 3,09,080 మంది ఓటర్లు ఉండగా అందులో 1,49,958 మంది పురుషులు 1,59,046 మంది మహిళలు 76 మంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 2,26,646 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,08,763 మంది పురుషులు 1,17,848 మంది మహిళలు 35 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో 1,32,711 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 64,924 మంది పురుషులు 67,767 మంది మహిళలు 18 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వము రంగం సిద్ధం చేయడంతో ఆయా మున్సిపాలిటీల పరిధిలో రాజకీయ పక్షాల నాయకులు అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యారు. ఇప్పటికే మున్సిపాలిటీల పరిధిలో, నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు నిర్వహించారు. గట్టి పోటీ ఇచ్చే గెలుపు గుర్రాలకు వార్డు సభ్యులుగా పోటీ చేసే అవకాశం కల్పించేందుకు ఆయా రాజకీయ పక్షాల నాయకులు తీర్మానించారు. వర్గ విభేదాలకు తావు లేకుండా ఐక్యంగా పనిచేసే వార్డుల్లో సభ్యులను గెలిపించుకునేందుకు అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు సైతం వ్యూహాలను రూపొందించుకొని ముందుకు సాగుతున్నాయి. ఈ ఎన్నికలను అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఇక అభ్యర్థుల ఎంపిక తరువాయి. షెడ్యూల్ ప్రకటించగానే ఆయా రాజకీయ పక్షాల అధిష్టానాలు అభ్యర్థులను ప్రకటించి ప్రచార పర్వానికి నాంది పలకనున్నారు. ఏది ఏమైనాప్పటికీ మున్సిపల్ ఎన్నికల హీట్ ఆయా మున్సిపాలిటీల పరిధిలో పెరిగింది.

## ఉత్కంఠతకు తెర

### (మొదటి పేజీ తరువాయి..)

కాగా పోచంపల్లి మున్సిపాలిటీ జనరల్ కు రిజర్వ్ అయింది .మహిళా సాధికారతను బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలకు రొటేషన్ విధానంలో స్థానాలు మారుస్తూ న్యాయబద్ధంగా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా పూర్తిగా చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.రిజర్వేషన్ల ప్రకటనతో స్థానిక నేతలు, ఆశావాహులు తమ ఎన్నికల వ్యూహాలను రూపొందించుకునే అవకాశం లభించిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మహిళా అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీ చేసే అవకాశం ఉండటంతో గ్రామ, పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ రిజర్వేషన్ల జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు.భువనగిరి మున్సిపల్ రిజర్వేషన్ లు ఇలా.. 1 వార్డు 1 బీసీ మహిళ,2 వార్డు ఎస్సి జనరల్ ,3 వార్డు ఎస్టీ జనరల్,4 వార్డు జనరల్ మహిళ, 5 వార్డు బీసీ మహిళా, 6 వార్డు బీసీ జనరల్ ,7 వార్డు జనరల్ మహిళ,8 వార్డు జనరల్ మహిళ, 9 వార్డు ఎస్సి జనరల్, 10 వార్డు 10 బీసీ జనరల్, 11వార్డు 11 జనరల్ మహిళ,12 వార్డు జనరల్ మహిళ, 13 వార్డు 13 బీసీ మహిళ, 14 వార్డు జనరల్,15 వార్డు 15 బీసీ మహిళ,16వార్డు 16 బీసీ జనరల్ ,17 వార్డు జనరల్,18 వార్డు జనరల్,19వార్డు 19 ఎస్సి మహిళ,20 వార్డు జనరల్,21వార్డు జనరల్ మహిళ, 22వార్డు ఎస్సి జనరల్ ,23వార్డు జనరల్,24 వార్డు జనరల్ మహిళ, 25 వార్డు జనరల్,26 వార్డు బీసీ జనరల్, 27 వార్డు జనరల్,28వార్డు జనరల్ మహిళ, 29 వార్డు బిసిజనరల్, 30 వార్డు జనరల్,31 వార్డు 31 బీసీ మహిళ,32 వార్డు ఎస్సి మహిళ ,33 వార్డు జనరల్,34 వార్డు జనరల్ మహిళ, 35 వార్డు బిసి జనరల్ఆలేరు మున్సిపాలిటీ లో పన్నెండు వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసిన కలెక్టర్ హనుమంత రావు...1 వార్డు జనరల్ (మహిళ) ,2 వార్డు ఎస్ సి (మహిళ) ,3 వార్డు జనరల్ ,4 వార్డు జనరల్ (మహిళ) 5 వార్డు బిసి జనరల్ ,6 వార్డు ఎస్ టి (జనరల్) ,7 వార్డు జనరల్ (మహిళ) ,8 వార్డు బిసి (జనరల్) , 9 వార్డు ఎస్సీ (జనరల్) ,10 వార్డు బిసి (మహిళ) ,11 వార్డు జనరల్ ,12 వార్డు జనరల్ (మహిళ)!!!భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ రిజర్వేషన్ లు ఇలా1వ వార్డు: బీసీ మహి 2 వ వార్డ్ : ఎస్సీ జనరల్3వ వార్డ్ : జనరల్4 వ వార్డ్ : జనరల్5 వ వార్డ్ : బీసీ జనరల్ 6 వ వార్డ్ : జనరల్ మహిళ 7 వ వార్డ్ : జనరల్ మహి8 వ వార్డ్ : ఎస్టీ జనరల్9వ వార్డ్ : బీసీ మహి10వ వార్డ్ : జనరల్ మహి11వ వార్డ్ : జనరల్ 12వ వార్డ్ : బీసీ జనరల్ 13వ వార్డ్ : జనరల్ మహిమోత్కూర్ మున్సిపల్ రిజర్వేషన్స్1వ వార్డుజనరల్ 2వ వార్డు ఎస్సి మహి3వ వార్డు ఎస్టీ జనరల్4వ వార్డుజనరల్ మహి5వ వార్డు జనరల్ మహి6వ వార్డు ఎస్సి జనరల్7వ వార్డుబీసీ మహిళ 8వ వార్డు జనరల్ మహిళ 9వ వార్డు జనరల్ 10వ వార్డు బీసీ జనరల్11వ వార్డుబీసీ జనరల్ 12వ వార్డుజనరల్ మహియాదగిరిగుట్ట మున్సిపల్ రిజర్వేషన్లు ఇలా...యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ పదవి రిజర్వేషన్ జనరల్ మహిళ కు కేటాయించినట్లు కలెక్టర్ హనుమంతరావు శనివారం ప్రకటించారు. 12 వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ వివరాలు చెప్పారు.1 వార్డు జనరల్ మహిళా, 2 వార్డు ఎస్ సి జనరల్, 3 వార్డు జనరల్ ,4 వార్డు బిసి (మహిళ) 5 వార్డు ఎస్టీ జనరల్ ,6 వార్డు (జనరల్) మహిళా, 7 వార్డు జనరల్ (మహిళ) , 8 వార్డు (జనరల్) , 9 వార్డు మహిళా (జనరల్) ,10 వార్డు బిసి (మహిళ) ,11 వార్డు బీసీ జనరల్ ,12 వార్డు బిసి.జనరల్ గా నిర్ణయించారు. దీంతో యాదగిరిగుట్టలో ఎన్నికల హడావిడి మొదలైంది.చౌటుప్పల్ మున్సిపల్ రిజర్వేషన్ లు ఇలా..1 వార్డు 1 జనరల్,2 వార్డు బిసి మహిళ ,3 వార్డు జనరల్ మహిళ,4 వార్డు ఎస్సిజనరల్ , 5 వార్డు జనరల్, 6 వార్డు జనరల్ మహిళ ,7 వార్డు జనరల్ మహిళ ,8 వార్డు ఎస్సిజనరల్ , 9 వార్డు బిసి జనరల్, 10 వార్డు జనరల్ మహిళ,11వార్డు జనరల్,12 వార్డు బీసీ జనరల్, 13 వార్డు బీసీ మహిళ, 14 వార్డు జనరల్ మహిళ,15 వార్డు జనరల్ మహిళ,16వార్డు బీసీ మహిళ ,17 వార్డు ఎస్సి మహిళ,18 వార్డు ఎస్టీజనరల్,19వార్డు జనరల్,20 వార్డు బీసీ జనరల్,

## పాఠశాల విధుల బాటలో మృత్యు వేట..

### (మొదటి పేజీ తరువాయి..)



పునఃప్రారంభమైన శనివారం రోజూ మాదిరిగానే విధులకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నల్గొండ టౌన్ నివాసి, తుంగతుర్తి మండలం కస్తూర్బా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి మామిడాల కల్పన (43), రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోరెడ్డి గీత (48) తీవ్ర రక్తగాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. అదే ప్రమాదంలో అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆలవాల సునీత రాణి (56), తుంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలవాల ప్రవీణ్ (48) తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అర్వపల్లి ఎస్ ఐ ఈట సైదులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణానికి చెందిన కారు డ్రైవర్ నదిపల్లి గిరి అతివేగంగా మరియు అజాగ్రత్తగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని, లింగంపల్లి యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ విషాద ఘటనతో తుంగతుర్తి మండలంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా విద్యా లోకం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

## యాదాద్రి దేవస్థానం ఈవోగా జె. భవాని శంకర్ నియామకం

### (మొదటి పేజీ తరువాయి..)

ద్వారా ఆలయ పరిపాలన, దర్శన వ్యవస్థ నిర్వహణ, ప్రసాదం పంపిణీ, టెంపుల్ ఎస్టేట్ భూముల పరిరక్షణ, ఆర్థిక లావాదేవీల పర్యవేక్షణ తదితర బాధ్యతలు భవాని శంకర్ ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి. యాదాద్రి పునర్నిర్మాణం అనంతరం భక్తుల రాక గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, సమర్థ పరిపాలన కోసం అనుభవజ్ఞుడైన అధికారిని నియమించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.త్వరలోనే భవాని శంకర్ బాధ్యతలు స్వీకరించి, ఆలయ సేవల మెరుగుదలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించే అవకాశం ఉందని సమాచారం.గుట్ట ఈవోగా విధులు నిర్వహించిన వెంకట్ రావు రాజీనామా తర్వాత ఖాళీ ఏర్పడింది.గతంలో యాదాద్రి దేవస్థానం ఈవోగా పనిచేసిన వెంకట్ రావు ఇటీవల వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేసిన విషయం పాఠకులకు విధితమే. ఆయన హయాంలో దర్శన వ్యవస్థలో కొన్ని సంస్కరణలు వచ్చినప్పటికీ, ప్రసాదం నాణ్యత,



క్యూలైన్ల నిర్వహణ, వీఐపీ దర్శనాలపై విమర్శలు కూడా వెల్లువెత్తాయి.ఆయన నిష్క్రమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడమే కాకుండా, ఆలయ పాలనను మరింత ప్రొఫెషనల్‌గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే భవాని శంకర్‌ను నియమించినట్లు తెలుస్తోంది.

### భవాని శంకర్ ముందున్న సవాళ్లు....

కొత్త ఈవోగా బాధ్యతలు చేపట్టనున్న భవాని శంకర్ ముందున్న ప్రధాన సవాళ్లు ఉన్నాయి.భక్తుల క్యూలైన్ల నిర్వహణలో పారదర్శకత,ప్రసాదం నాణ్యత ,నియంత్రణ,ఆలయ ఆస్తుల పరిరక్షణ,టెంపుల్ ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాల్లో జవాబుదారీతనం,స్థానిక ఉద్యోగుల సమస్యల పరిష్కారం,పర్యాటక అభివృద్ధి సమన్వయం,ఆలయానికి రోజూ వేలాది మంది భక్తులు వచ్చే నేపథ్యంలో, ఆయన పరిపాలనా అనుభవం కీలకంగా మారనుంది.ఈ బదిలీ కేవలం సాధారణ పరిపాలనా మార్పు కాదని, యాదాద్రి ఆలయ నిర్వహణలో దీర్ఘకాలిక వ్యూహాత్మక మార్పులకు సంకేతమని రాజకీయ, పరిపాలనా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

మఠంపల్లి. జనవరి 17 ప్రభాతవార్త.





త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ మండలం లోని ముగ్ధమ్ నగర్ లో అగ్రికల్చర్ కాలేజీ కీ శంకుస్థాపన చేయు ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముగ్ధమ్ నగర్ లో 126.కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజికీ శంకుస్థాపన చేయు శిలాఫలకం ప్రదేశాన్ని పరిశీలించి చదును చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. తదుపరి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా,మఠం పల్లి మండలం,మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన జిల్లా ఎస్ పి కె నరసింహ తో కలిసి మట్టపల్లి లో గవర్నర్ రాక ఏర్పాట్ల పై అధి కారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థానాన్ని పూలతో అందంగా అలంకరించాలని, గవర్నర్ దంపతులు గర్భగుడిలో పూజలు చేయుటకు తగిన ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను, ధర్మకర్తలను ఆదేశించారు. మట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్లు, కాలువలు, నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని, రోడ్ల పై ఎక్కడైనా గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండడమే కాకుండా, అత్యవసర మందులు,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, గవర్నరు విశ్రాంతి తీసుకొనుటగాను గెస్ట్ హౌస్ శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, గ్రీన్ కార్పెట్లు, రెడ్ కార్పెట్లు పరవాలని, పూల మొక్కలతో దేవాలయాన్ని అందంగా అలంకరించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ హెలి ప్యాడ్, పార్కింగ్, ట్రాఫిక్,బందోబస్తు చూసుకోవాలని అలాగే వ్యవసాయ శాఖ, డి ఆర్ డి ఏ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ, తాసి ల్దారులు కవిత,మంగా, డీఈవో శ్రీధర్ రెడ్డి, ఇంచార్జ్ డి ఆర్ డి ఏ పి డి శిరీష, ఆర్ బి, డి ఇ సీతారామయ్య, జిల్లా వైద్య అధికారి, డి పి ఓ యాదగిరి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు,విజయ్ కుమార్, ఈవో జ్యోతి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి నలుగురికి గాయాలు

కట్టంగూర్, జనవరి 17, ప్రభాతవార్త,

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెంది నలుగురు తీవ్రంగా గాయపడిన సంఘటన హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి మృతుని కుటుంబీకులు, కట్టంగూరు పోలీసులు అందించిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన నేరటి అనిల్ కుమార్ (45) అతని మిత్రుడు ఇమ్మడి కార్తీక్ రెడ్డి, సంపత్ తిరుమల్, శీలం పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల సాయికుమార్ లు ఈనెల 14న హైదరాబాద్ నుంచి విజయవాడకు కారులో వెళ్లారు. తిరిగి శనివారం తెల్లవారుజామున హైద్రాబాద్ నకు వెళ్లేందుకు విజయవాడ నుంచి బయలుదేరి తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో కట్టంగూర్ శివారులోని ముత్యాలమ్మ గూడెం గ్రామం దాటిన తర్వాత డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి చెట్టుకు ఢీకొట్టాడు. దీంతో వెనుక సీట్ లో కూర్చున్న అనిల్ కుమార్ తో పాటు మిగతావారు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వారిని సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా అనిల్ కుమార్ చికిత్స పొందుతూ మృతి చెందారు. మిగతావారు చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు మృతుని భార్య నేరటి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ తెలిపారు.





## పట్నం బాట పట్టిన కార్ల బారులు

చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను స్వగ్రామంలో చేసుకొని తిరిగి హైదరాబాద్ పట్టిన కార్లతో జాతీయ రహదారి నిండి పోయినది. పట్టణంలో ప్రధాన రహదారితో పాటు సర్వీస్ రోడ్ లో కూడా వాహనాలను అనుమతించడంతో ఎనిమిది వరుసలుగా కార్ల బారులు పట్నం బాట పట్టాయి. దీంతో పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మధ్యలో ఇరుకున్న అంబులెన్స్ లోపల ఉన్న రోగుల ఇబ్బందులు చెప్పలేనివి. రోడ్డు దాటడానికి వీలు లేకుండా రహదారిపై వాహనాలు వెళుతున్నాయి. వాహనాలలో బయలుదేరి వారికి ట్రాఫిక్ జాములతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కొన్ని వాహనాలను రామన్నపేట మీదుగా దారి మళ్లించారు. సిఐ నాగరాజు ఎస్ ఐ రవి , సిబ్బందికి సూచనలు చేస్తూ ఎక్కడికి అక్కడ చర్యలు తీసుకుంటూ వాహనాలను ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.





# నేరాలు-దారుణాలు

## చందనపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

నల్గొండ రూరల్ జనవరి 17, ప్రభాతవార్త:



నల్గొండ రూరల్ మండలం లోని చందనపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. టివిఎస్ వాహనంపై వెళ్తున్న వ్యక్తి రోడ్డు దాటు తుండగా టివిఎస్ ను స్కూల్ బస్సు ఢి కొట్టిందన్నారు. టివిఎస్ పై ఉన్న వృద్ధుడికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు.ప్రమాదం గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. కట్టంగూర్ 108 అంబులెన్స్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరికొని సంఘటన స్థలంలోనే క్షతగాత్రుడికి సిబ్బంది ప్రథమ చికిత్స అదించారు. క్షతగాత్రుడిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, గాయపడిన వ్యక్తి పెద్ద సూరారం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.ప్రమాదంపై పోలీసులు విచారణ చేపట్టారు.

## విద్యుత్ఘాతంతో హెల్పర్‌కి తీవ్ర గాయాలు

హుజూర్ నగర్ క్రైమ్, జనవరి 17, ప్రభాతవార్త:



మండలంలోని గోపాలపురం గ్రామం లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద రిపేరు చేస్తుండగా ప్రయివేటు హెల్పర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాల్వ వెంకటేశ్వరరావు గ్రామంలో ప్రయివేటు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమములో శనివారం కాచవారిగూడెం రోడ్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ నుంచి కరంటు సప్లయ్ అవకపోవడంతో ఫీజు వేయడానికి ట్రాన్స్ఫార్మర్ వద్ద రిపేరు చేస్తుండగా పైన ఉన్న హైపవర్ విద్యుత్ వైర్లు తగలడంతో షాక్‌కు గురై కింద పడిపోయాడు. దీంతో ఎడమచేయి, కుడి కాలు కాలి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన వెంకటేశ్వరరావు ను స్థానికులు 108 లో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు కు తరలించారు.

## అమావాస్య పురస్కరించుకొని ఆలయంలో అన్న ప్రసాద వితరణ

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 17



నార్కెట్పల్లి మండల కేంద్రంలోని కలియుగ ప్రత్యక్ష దైవం, మహాజ్ఞాని కాలజ్ఞానకర్త జగద్గురు శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రతినెల పౌర్ణమి అమావాస్య సందర్భంగా స్వామి వారి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది కార్య క్రమంలో భాగంగా ఆదివారం అమావాస్య పురస్కరించుకొని గడగోజు యాదమ్మ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి అన్న ప్రసాద కార్యాలయంలో స్వామివారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఆలయల్లో స్వామివారి సన్నిధిలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం మహా నైవేద్యం మంగళహారతి సమర్పించి సమర్పించిన అనంతరం మహా నైవేద్యాన్ని భక్తులందరికీ అన్న ప్రసాదంగా అందజేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అర్చకులు, కమిటీ సభ్యులు, అన్నప్రసాద కార్యాలయ ఫౌండర్ గడుగోజు సత్యనారాయణ చారి కోరారు.

## ఆశ వర్కర్ల సేవలు అభినందనీయం



మునగాల , జనవరి 17, ప్రభాతవార్త

:ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆశ వర్కర్లకు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులకు అనారోగ్య సమయంలో ఆపదలో ఆదుకోవడంలో ఆశ వర్కర్ల ముందుఉంటారన్నారు. గ్రామంలోని వివరాల నమోదులో పూర్తి సమాచారం ఉంటుందన్నారు. వైద్య సేవలకు ముందు ఆరోగ్య నియమాలపై ప్రజలను చైతన్య పరచడంలో వారి పాత్ర కీలకమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు వల్లోజు వసంత కుమార్, సురేష్ , గండు కోకిల, ఆశ వర్కర్లు అనిత ,వనజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఐక్యతకు చిహ్నం



మునగాల , జనవరి 17, ప్రభాతవార్త :

క్రీడలు ఐక్యత కు చిహ్నం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ములుకులపల్లి రాములు అన్నారు.మండల పరిధిలోని కొక్కిరేణిలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు కొక్కిరేణి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు,ముగ్గుల పోటీలు గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఎం మహిళ ఐద్వ డివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఈ ఆటలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. గ్రామాల్లో క్రీడలు నిర్వహించడం తో కులమత బేధాలు లేకుండా గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసిమెలిసి ముందుకు సాగుతారని క్రీడలు ఐక్యతకు చిహ్నం అని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాలకతీతంగా సిపిఎం పార్టీ క్రీడలనుప్రోత్స హిస్తుందన్నారు.ఈ క్రీడల్లో మొదటి కబడ్డీ మొదటి బహుమతిగా కల్లూరు ద్వితీయ బహుమతిగా కొక్కిరేణి గెలుపొందినట్లు తెలిపారు. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వర రావు, ( సర్పంచ్ దాసరి శ్రీను, ఎం. ముత్యాలు, వట్టేపు సైదులు , డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి ధరావత్ రవి, దాసరి నరేష్, జాల వీరబాబు, కోటయ్య, గడ్డం సైదులు, పొన్నం బ్రహ్మం పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త



:అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరుకోవడం పై బృందావనపురం గ్రామంలో నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు వేగంగా వెళ్ళవద్దు అని రోడ్డుపై ఉన్న సూచిక బోర్డులను గమనించాలని కోరారు. అతివేగం వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదని తెలిపారు. బ్లాక్ స్పాట్స్ వద్ద పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని నిత్యం ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రవికుమార్ కు బాలల సాహితీ పురస్కారం..




. కోదాడ, జనవరి 17, ప్రభాతవార్త:

సాహితీ లోకంలో తన కలంతో, గళంతో రాణిస్తున్న పట్టణానికి చెందిన కొండ్లే రవికుమార్ శనివారం తిరుపతిలో జరిగిన బాలల సాహిత్యోత్సవ వేదికపై బాలల నేస్తం సంస్థ అవార్డును పొందాడు. రవికుమార్ రాసిన ఖిసమిష్టి కృషికి కథకు బాలల నేస్తం సంస్థ అవార్డును అందజేసింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర సారసత్వ పరిషత్ ప్రతినిధి గరిపెల్లి అశోక్ మాట్లాడుతూ నాయిని కృష్ణకుమారి చే ఖికోకిలఖిగా నామధేయం పొందిన రవికుమార్, రేడియో వ్యాఖ్యాతగా కూడా విశేష ప్రజాదరణ పొందారన్నారు. వైవిధ్యమైన కథలు, కవితల ద్వారా ఆయన చేస్తున్న సాహిత్య సేవకు ఈ పురస్కారం తగిన గుర్తింపు అన్నారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రవికుమార్ కు పురస్కారం రావడం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## వార్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం

నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త :

మండలంలోని సిరిపురం గ్రామ వార్డు సభ్యుడిగా మొక్కరామయ్య శనివారము గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్ కుమార్ ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. అనారోగ్య కారణాలతో డిసెంబర్ 22న ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. వార్డులోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్లకు యూనిఫామ్ పంపిణి

అనంతగిరి జనవరి 17 ప్రభాత వార్త:



ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరలను సర్పంచ్ నకిరికంటి వీరభద్రమ్మతో కలిసి ఆశా వని ల్యాం హిమబిందు,ఎంపీడీవో హరి సింగ్ అందజేశారు. కరోనా సమయంలో ఆశా వర్కర్ల సేవలను అభినందిస్తూ,ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశాన్ని డా.ఫిరోజ్ ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడుతూ వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేయుటకు తీసుకోవలసిన పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో యాతకుల మధు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### ఖమ్మం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

అనంతగిరి ఫిబ్రవరి 17 ప్రభాత వార్త:

సీపీఐ 100 సంవత్సరాల ముగింపు సందర్భంగా ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో 50 మంది జన సేవాదళ్ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి శిక్షణ ఇన్స్పెక్టర్లు మేకల శ్రీనివాస్,రాజు హాజరై శిక్షణ అందించి పలు సూచనలు చేశారు.అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత ఉపాధి,ఉద్యోగాల కల్పనలో విఫలం కావడంతో యువశక్తి పాలకులు నిర్వీర్యమవుతుందన్నారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు.సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరగనున్నాయన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బత్తిని వీరబాబు,స్థానిక సర్పంచ్ వాడకొప్పుల ఉమా లింగయ్య,సహాయ కార్యదర్శి నరేష్,సీనియర్ కామ్రేడ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్ 3 లో ఉద్యోగం పొందిన మండల వాసి



నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త :

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపెల్లి నాగరాజు గ్రూప్ 3 పరీక్షల్లో ప్రతిభను చాటుకొని రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను కూడా స్వీకరించారు. కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించడం పట్ల సంతోషంగా ఉందని నాగరాజు అన్నారు. గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్త పల్లి రమేష్, తల్లిదండ్రులు, గ్రామస్తులు నాగరాజును అభినందించారు. మరిన్ని ఉన్నత ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు.

## దుస్తుల పంపిణీ



నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త

:మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో శనివారం జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్ ఆశా కార్యకర్తలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు గ్రామీణ వ్యవస్థలో వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని, వారు గర్భిణీ లకు బాలింతలు చిన్నపిల్లల కు సేవలు అందించడంలో వారి కృషి ఎనలేనిది అని అన్నారు.ఆశలకు యూనిఫామ్ అనేది ఒక అధికారిక గుర్తింపు అని, యూనిఫాం ద్వారా ప్రజలు సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని,విధి నిర్వహణ సమయంలో ఆశాలు యూనిఫామ్ తప్పక ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, వార్డు మెంబర్లు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి గోపినాథ్,గ్రామ కార్యదర్శి ఉమారాణి,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ మూర్తి, ఎ.యన్.ఎం రాధ, ఆశా కార్యకర్తలు సైదమ్మ, సునీత, శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త :

202627 విద్యా సంవత్సరానికి మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు చేసుకోవాలని కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిశ్వరి తెలిపారు. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు కూడా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనవరి 28 నుంచిఫిబ్రవరి28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. హాల్ టికెట్లు ఏప్రిల్ 9 నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. ఏప్రిల్ 19న ఆరవ తరగతికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మిగిలిన తరగతులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఆరవ తరగతిలో రెండు సెక్షన్లు ఉంటాయని ఒక్కొక్క సెక్షన్లో 50 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఏడు నుంచి పదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు మాత్రమే అడ్మిషన్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఓసి విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు 125 రూపాయలు దరఖాస్తు ఫీజు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు కరివిరాల మోడల్ స్కూల్లో సంప్రదించాలన్నారు.

## నేరుగా విత్తిన వరి సాగుపై రైతులకు అవగాహన

త్రిపురారం, జనవరి 17. ప్రభాతవార్త:.

కూలీల కొరతను అధిగమించి వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడమే లక్ష్యంగా అధిక దిగుబడులు సాధించడంలో భాగంగా మూసపద్ధతి వ్యవసాయ విధానాలను విడనాడి నేరు గా విత్తిన వరి విధానం ( డి ఎస్ ఆర్ ) ప్రాజెక్టు అమలుపై రైతులకు అవగాహన కల్పించడం వల్ల వరి సాగును సుస్థిరంగా అభివృద్ధి చేయవచ్చని భారత గురువిత్తన పరిశోధన సంస్థ కు చెందిన అగ్రా నమీ విభాగధిపతి డాక్టర్ ఆర్. మహేందర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో భారత పరిశోధనా సంస్థ ( ఐ సి ఏ ఆర్ ఎ ఐ ఆర్ ఆర్), ఎస్ బి ఐ ఫౌండేషన్ (సిఎస్ఆర్) తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా నేరుగా విచ్చిన వరి సాగుపై రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించి సుస్థిరంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేరుగా విత్తిన వరి సాగులో పాటించవలసిన భూమి తయారీ,విత్తన మోతాదు, పోషకాల నిర్వహణ, కలుపు నియంత్రణ, ఖర్చులు తగ్గించే సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. సి ఎస్ ఆర్ ప్రాజెక్టు ద్వారా రైతులకు అందుతున్న సాంకేతిక సహాయం ఇన్ పు ట్ మద్దతుతో పాటు వరి సాగులో వ్యయాలు



తగ్గించి ఉత్పాదకత పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడేలా రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ ఎస్. కవి రాజు నేరుగా విచ్చిన వరి సాగులో శాస్త్రీయ పద్ధతులు, యాంత్రికరణ, ఖర్చులు తగ్గి చే సాంకేతికతలపై అవగాహన కల్పించారు. మండలంలోని మర్రిగూడెం, హాలియా మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన నేరుగా విచ్చే వరి సాగు చేస్తున్న రైతులకు బ్యాటరీతో పనిచేసే స్ప్రేయర్లను, దాన్ 60 వరి విత్తనాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ బిల్డింగ్ విభాగాది పతి సాయి ప్రసాద్, స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, చైల్డ్ అభ్యస్, మద్య పానం, వ్యవసాయం పై అవగాహన సదస్సు

హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరి 17, ప్రభాతవార్త

: మండల పరిధిలోని నాయకుని తండా లో శనివారం ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఫ్యూచర్ స్టార్ టీం సమక్షంలో విద్యా, చైల్డ్ అభ్యస్, యువత మద్య పానం బానిస పై ఆధునిక వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ యువతి, యువకులు విద్యను బాగా అభ్యసించి, ఉన్నత స్థాయిలో రానించాలి అన్నారు, అదేవిధంగా నిరుద్యోగులు ఖాళీ ఉండకుండా వారు సొంత ఆలోచన తో వ్యాపారం కానీ, ప్రోడక్ట్ తయారీ రంగం పై దృష్టి సారించాలనిన్నారు చైల్డ్ అభ్యస్ భాగంగా 03సం"నుంచి 18సం"వయస్సులో ఉన్నా యువతి, మహిళల ప్రేమేయం లేకుండా, అనభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలకు కారకులు అవతారనిన్నారు. ఈ సమాజంలో రోజు రోజు చిన్న పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. మద్యానికి బానిస అయి డ్రగ్స్, గంజాయి అలవాటు పడి జీవితాన్ని ఆగం చేసుకోకుండా జాగ్రత్త వహించాలనిన్నారు. రైతులు అధిక పెట్టుబడి పెట్టి, తక్కువ దిగుబడి



వచ్చి నష్టం పోతున్నారనిన్నారు. అందుకని వ్యవసాయ అధికారులను పిలిచి భూసార పరీక్షలు చేయించి, వారు సూచించిన సేంద్రియ వ్యవసాయ పంటలు వేసి అధిక దిగుబడి తేవాలని సూచించారు. ప్రొజెక్టర్ ద్వారా స్క్రీన్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించిన్నారు. అదేవిధంగా ఐటీ, ఇంటర్, ఎస్ ఎస్ సి లో టాపర్ ఫలితాలు వచ్చిన విద్యార్థులకు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూల బిచ్యాలు నాయక్, ఉపసర్పంచ్ మోతిలాల్, ఉపాధ్యాయులు డాక్టరేట్ మేరావత్ భాను నాయక్.. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మోహన్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి బాబు ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు రమేష్, ఫ్యూచర్ స్టార్ టీం శివా, లాలు, కృష్ణ, రమ్మీ రమేష్, ముని, రవీందర్,నరసింహ, శ్రీకాంత్, రఘు, దస్రు, గ్రామ నాయకులు నాగేందర్, హతిరాం,గ్రామ పోలీస్ అధికారి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ వార్త

## సీఎం కప్ ఆటల పోటీలకు టార్చ్ ర్యాలీ



అడ్డగూడూరు, జనవరి 17 ప్రభాతవార్త:

సీఎం కప్ ఆటల పోటీలను పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో టార్చ్ ర్యాలీని నిర్వహించారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఉత్సాహంగా మీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ... యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28 నుంచి 31వరకు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నందు మండల స్థాయిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో ఎంఈఓ నర్ర సబిత, ఎంపీఓ ప్రేమలత, సూపరింటెండెంట్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## రాజిరెడ్డిని పరామర్శించిన సర్పంచ్

ఆత్మకూరు(ఎం ), జనవరి 17 (ప్రభాతవార్త)

:ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాస రాజిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కృపతో యాస రాజిరెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకే ప్రాధాన్యత.

త్రిపురారం, జనవరి 17. ప్రభాతవార్త:.



మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రిడ్, ఇంట్రా సమన్వయంతో పనిచేసి మంచినీటి సక్రమ సరిపడకే ప్రాధాన్యతను ఇస్తామని మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని లోక్యతండ గ్రామానికి మిషన్ భగీరథ నీరు ట్యాంక్ లోకి రాకపోవడం పై స్థానిక సర్పంచి నేనావత్ జ్యోతి కాంతారావు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన మిషన్ భగీరథ లైన్ పరిశీలించుకుంటూ అప్పలమ్మ గూడెం గ్రామం వద్ద పైపులైన్ల సరఫరాలో అంతరాయాన్ని సిబ్బంది సహాయంతో జెసిపి తో మరమ్మతులు చేసి 40000 లీటర్ల ట్యాంకు నీటి సరఫరాను అందించినట్లు ఆయన తెలిపారు. గ్రి డ్ పరంగా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సాధ్యాసాధ్యాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## హాలియా మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు

హాలియా, ప్రభాతవార్త, జనవరి 17:

నల్గొండ జిల్లా కేంద్రంలో శనివారం వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. హాలియా మున్సిపాలిటీ చైర్మన్ జనరల్ కాగా మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా వార్డుల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. 1.వార్డ్ బిసి.జనరల్ 2.వార్డ్ జనరల్ మహిళా.3.వార్డ్ జనరల్ జనరల్.4.వార్డ్ జనరల్ మహిళా.5.వార్డ్ జనరల్ మహిళా.6.వార్డ్ యస్.సి జనరల్.7.వార్డ్ జనరల్ జనరల్.8.వార్డ్ జనరల్ మహిళా.9.వార్డ్ బిసి. జనరల్.10.వార్డ్ బిసి. మహిళా.11.వార్డ్ యస్.టి జనరల్.12.వార్డ్ యస్.సి మహిళా రిజర్వేషన్లుగా ఖరారు చేశారు.

## పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్




సంస్థాన్ నారాయణపురం జనవరి 17 ప్రభాతవార్త,

యువతలో క్రీడా స్ఫూర్తి పెంచడానికి సీఎం కప్ దోహదపడుతుందాని, పల్లెల నుండి ప్రపంచ స్థాయికి విజేతల కొరకు సీఎం కప్ అని ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిఈ సందర్భంగా అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పైన చూపిన సర్క్యులర్ నాలుగు క్లస్టర్ ఫిజికల్ డైరెక్టర్, మన మండల విద్యాధికారి వీటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర విషయములు చూసుకుంటారు. ముందుగా గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గం స్థాయి, జిల్లా స్థాయి లో పోటీలు జరుగును అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ, ఎంపీ ఓ, ఎస్సై, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్, జీరామ్‌జీ స్కీం, విద్యుత్-విత్తన బిల్లులు రద్దు చేయాలి

ఆత్మకూర్(ఎం ), జనవరి 17 ప్రభాతవార్త

: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, వీబీ జీ-రామ్‌జీ చట్టం (జీరామ్‌జీ స్కీం), జాతీయ విత్తన చట్టం మరియు విద్యుత్ సవరణ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ చట్టాల రద్దు కోసం ఈ నెల 19న భువనగిరిలో నిర్వహించే భారీ నిరసన బహిరంగ సభను కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక,కర్షక పోరు యాత్ర బస్సు జాతా ఆత్మకూర్ మండల కేంద్రానికి చేరుకుంది. సీఐటీయూ మండల కన్వీనర్ కూరెళ్ల కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సభలో చంద్రారెడ్డి మాట్లాడుతూ, గత 12 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజల హక్కులు, రాష్ట్రాల హక్కులు కాలరాయబడ్డాయని విమర్శించారు. ప్రజా సంక్షేమం పేరుతో మాట్లాడుతూనే కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ,అంబానీలకు అప్పగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరించుతున్నాయని, విద్యుత్ సవరణ చట్టం ద్వారా రైతులకు, పేదలకు అందుతున్న ఉచిత విద్యుత్‌ను ఎత్తివేయాలని కేంద్రం చూస్తోందని అన్నారు. దేశంలోనే తెలంగాణ విత్తనోత్పత్తిలో ముందంజలో ఉందని, దీనిపై నియంత్రణ కోసం కేంద్రం కొత్త విత్తన చట్టం తెచ్చిందని ఆయన ఆరోపించారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 19న భువనగిరిలో జరిగే కార్మిక-కర్షక ఐక్యత దినోత్సవ సభకు మండలం నుంచి భారీగా తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, వృత్తి సంఘాల జిల్లా నాయకులు వేముల బిక్షం, సీఐటీయూ సీనియర్ నాయకుడు రచ్చ గోవర్ధన్, రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వడ్లకొండ బిక్షపతి, చిట్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన దేవరకొండను జిల్లాగా ప్రకటించాలి:నాగరాజు నాయక్

కొండమల్లేపల్లి,జనవరి17,ప్రభాతవార్త:



దేవరకొండ నియోజకవర్గాన్ని తక్షణమే జిల్లాగా ప్రకటించాలని లంబాడీల ఐక్యవేదిక జిల్లా ఇన్‌చార్జ్ కొర్ర నాగరాజ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజనుల ఆధిక్యతతో కూడిన ఈ ప్రాంతం ఎన్నో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక వెనుకబడి ఉందని తెలిపారు.దేవరకొండ ప్రాంతంలో అధికసంఖ్యలో గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరిలో ఎక్కువమంది నిరుపేదలేనని చెప్పారు.ప్రభుత్వ పథకాలు సకాలంలో అందకపోవడంతో జీవన పోరాటం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.గతంలో బతుకుదెరువుకోసం కొందరు గిరిజన కుటుంబాలు తమ ఆడబిడ్డలను అమ్ముకునే దారుణ పరిస్థితులు ఎదుర్కొన్నారంటే ఈ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దుస్థితికి గత పాలకుల నిరక్ష్యమేకారణమని మండిపడ్డారు. అభివృద్ధి అన్న మాటవినిపించకుండా,దేవరకొండను కేవలం ఓటుబ్యాంక్‌లా మాత్రమే ఉపయోగించుకున్నారని విమర్శించారు.దేవరకొండను జిల్లాగా ప్రకటిస్తే గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని,ఉపాధి వనరులు పెరుగుతాయని తెలిపారు.విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులు విస్తరిస్తాయని,ప్రభుత్వ సేవలు ప్రజలకు నేరుగా చేరే అవకాశం ఉంటుందని వివరించారు.వెనుకబడిన దేవరకొండకు జిల్లా హోదా ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించాలని ఈ సందర్భంగా నాగరాజు నాయక్ కోరారు.గిరిజనుల అభివృద్ధికి ఇదే సరైన సమయం అని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దేవరకొండ జిల్లా అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని,లేనిపక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## భూభారతి అక్రమాల కేసులో ఇద్దరు అరెస్ట్

తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త

ధరణి భూభారతి రిజిస్ట్రేషన్లలో జరిగిన అక్రమాల కేసులో శనివారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తుర్కపల్లి ఎస్సై మహమ్మద్ తక్కుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టు చేసిన వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు, ఒక మానిటర్, ఒక సిపియు, రెండు ప్రింటర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు .వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నల్ల శ్రీకాంత్, వెంకటాపూర్ గ్రామానికి చెందిన సిద్ధంకి మహేందర్ లను రిమాండ్ చేసినట్టు తెలిపారు. ఇదే కేసులో ఉన్న మిగతా నిందితులైన పసుపు నూరి బసవరాజు, జెల్ల పాండు, నార భాను ప్రసాద్ మెగావత్ దశరథ ని జనగామ పోలీస్ వారు అరెస్టు చేసి రిమాండ్ చేసినట్టు తెలిపారు

## నడిగూడెం లో సీఎం కప్ ప్రారంభం



నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త :

క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయటమే సీఎం కప్పు క్రీడల ప్రధాన ఉద్దేశం అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 17 నుండి 22వ తేదీ వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో భాగంగా గ్రామ స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడలను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు సీఎం క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు కాసాని మాధవి గోపీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాతకోట్ల నాగరాజ్, చింతల రమేష్, క్రీడాకారులు ఆకాష్, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి

మోటకొండూర్, జనవరి 17, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ దశదినకర్మ కార్యక్రమంలో మాజీ డి సి సి బి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శనివారం పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాల్ద లింగం, సదాశివుడు జీవిలికపల్లి వెంకటేష్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరు లు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ వెంకన్న



చండూరు,జనవరి17,ప్రభాతవార్త:

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ ఎంపీపీ తోకల వెంకన్న శనివారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అనంతరాజుగౌడ్,అబ్బనబోయిన అంజయ్య, పడసనబోయిన పాండు,పెద్దగోని శ్రీనివాస్ గౌడ్,నకిరేకంటి వెంకన్న పాల్గొన్నారు.

## వినియోగదారుడు ఫిర్యాదు చేస్తే గ్యాస్ ఏజెన్సీ రద్దు....



చండూరు,జనవరి17,ప్రభాతవార్త:

గ్యాస్ సిలిండర్ సరఫరాలో అక్రమాలు జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదని,గ్యాస్ డెలివరీ బాయ్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి వెనుకాడబోమని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు.గ్యాస్ సిలిండర్లకు ఎక్కువ రూపాయలు తీసుకున్నట్లుగా వినియోగదారులు ఫిర్యాదు ఫిర్యాదు చేయడంతో శనివారం గ్యాస్ సరఫరాచేసే బండ్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీకి అక్రమంగా అధికంగా డబ్బులు వసూలుచేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని హెచ్చరించారు.గ్యాస్ బండల సరఫరాలో కొందరు డెలివరీ బాయ్‌లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.అక్రమ వసూళ్ల కు పాల్పడేవారిపై ఒక్కరు ఫిర్యాదు చేసిన గ్యాస్ ఏజెన్సీ రద్దు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వినియోగదారులు తాము తీసుకున్న గ్యాస్‌కు రశీదు కూడ ఇవ్వటం లేదన్న ఫిర్యాదులు అధికంగా ఉన్నాయని అన్నారు.గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వినియోగదారుల ను విఐపిలుగా పరిగణించాలని సూచించారు.

## నిజాలను నిర్భయంగా వెలికితీసే పత్రిక వార్త



చండూరు,జనవరి17,ప్రభాతవార్త:

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను దివంగత మాజీ ఎంపీ,మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి తనయుడు పాల్వాయి శ్రవణ్ కుమార్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులకు,ప్రజా ప్రతినిధులకు తెలుపుతూ వార్త దినపత్రిక వారధిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్బనబోయిన అంజయ్య,మాధగోని ప్రతాప్, కటికం శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కొండమల్లేపల్లి,జనవరి17,ప్రభాతవార్త:

కొడమల్లెపల్లిలో జాతీయ దినపత్రిక 2026 క్యాలెండర్‌ని శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్తాపత్రిక ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధుల,అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందు ఉంటుందని,నిజాయితీగా పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## ధవనమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన లింగం గౌడ్

మర్రిగూడ జనవరి 17 ప్రభాతవా



ఇందుర్తి మేటి చందాపూర్ గ్రామంలో కుంభం దవనమ్మ దశదిన కర్మ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తీళీళీ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ హాజరై దవనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు దవనమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పదం రవి, మాజీ సర్పంచ్ జంగిలి రవి, వీరమల్ల మల్లయ్య గౌడ్, చెరుకు రమేష్ గౌడ్, ఐతగొని అశోక్ గౌడ్, పదం శ్రీనివాస్, పదం నవీన్, వీరమల్ల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుడు రాములు మృతి

మర్రిగూడ జనవరి 17 ప్రభాతవా



కేబీ పల్లి గ్రామపంచాయతీకి చెందిన కార్మికుడు బూడిద రాములు (గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సీఐటీయూ మండల కమిటీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ విప్లవ జోహార్లు అర్పించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, రాములు ఎన్నో ఏళ్లుగా గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా, గ్రామపంచాయతీ కారోబార్‌గా సేవలందించారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామావత్ రాజు నాయక్, నక్క నరసింహ, మైలారం నరసింహ, బూడిద కృష్ణయ్య, పోతరాజు కృష్ణయ్య, బూడిద జంగయ్య, మాడుగుల శీను, రామచంద్రం, జిల్లా నాయకులు అమృత, సిరిసాల లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ కార్మికుడిగా పనిచేస్తున్న బూడిద రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు మాతంగి నవీన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000/ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గండు సత్తయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి నర్సింహ, పోలె మహేష్, కారింగు నర్సింహ, సిర్పంగి శ్రవణ్, దండెం వెంకన్న, బూడిద నర్సింహ, దండెం రాములు, నకరగంటి శశి, జిలాగోని శివ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనుల పరిశీలన

మర్రిగూడ జనవరి 17ప్రభాతవా



శివన్నగూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవన పనులను గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకొని, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. నూతన గ్రామపంచాయతీ భవనం పూర్తి అయితే గ్రామ ప్రజలకు మెరుగైన పాలన, సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.

# చెరువుగట్టు ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 17**



దక్షిణ కాశీగా వీరాజిల్లుతున్న నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువు గట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు, అధికారులు వారికి పూర్ణకుంమంతో



స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని, వేదాశీస్సులు అందజేశారు. గుట్ట మొత్తం కలిగి దేవాలయ ప్రాంగణమంతా కలియతిరిగి ఎంతో ఇంతటి మహిమాన్వితమైన పుణ్యక్షేత్ర క్షేత్రాన్ని దర్శించు కోవాలని ఎన్నో రోజులుగా కోరుకుంటున్నాను, ఆ కోరిక ఇప్పుడు నెర వేరిందని, ఈ క్షేత్రానికి వచ్చాక ఎంతో ఆధ్యాత్మిక ఆనందం కలిగిందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ క్షేత్రానికే ప్రత్యేకమైనటువంటి మూడు గుండ్ల పైన ఉన్న స్వామి వారిని దర్శించుకుని పులకించిపోయారు.వారి వెంట నార్కట్పల్లి తహసిల్దార్ ఎన్. వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, చిట్యాల సిఐ కే నాగరాజు, నార్కెట్పల్లి ఎస్సై పి విష్ణుమూర్తి, చెరువు గట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు, సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు అధికారి వి.రాంబాబు, సీనియర్ సహాయకులు జగదీష్, ఉన్నారు.

# ఖరారు అయిన చిట్యాల మున్సిపాలిటీ రిజర్వేషన్లు

**చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త**




చిట్యాల మున్సిపాలిటీ రిజర్వేషన్లు శనివారం ఖరారు చేశారు. రొటేషన్ పద్ధతిలో భాగంగా మున్సిపల్ చైర్మన్ ఈసారి జనరల్ మహిళ కు కేటాయించారు. ఇక వార్డుల వారిగా గతంలో ఓసీ జనరల్ గా ఉన్న ఒకటో వార్డు ఎస్సి జనరల్ కు, ఎస్టీ జనరల్ గా ఉన్న రెండవ వార్డు బీసీ మహిళ కు, ఓసీ జనరల్ గా ఉన్న మూడో వార్డు ఎస్సీ మహిళ గా, ఓసీ మహిళ గా ఉన్న నాలుగో వార్డ్ ఎస్టి జనరల్, బిసి మహిళ గా ఉన్న ఐదో వార్డు జనరల్ మహిళ, ఓసీ మహిళ గా ఉన్న ఆరో వార్డు బిసి, ఎస్సీ జనరల్ గా ఉన్న ఏడవ వార్డు జనరల్ మహిళ గా, ఎస్సీ మహిళ గా ఉన్న ఎనిమిదో వార్డ్ జనరల్, బీసీ జనరల్ గా ఉన్న 9వ వార్డు జనరల్ గా, ఓసీ మహిళ గా ఉన్న పదవ వార్డు బిసి, ఓసీ మహిళ గా ఉన్న 11వ వార్డ్ జనరల్ మహిళ గా, బీసీ జనరల్ గా ఉన్న 12వ వార్డు జనరల్ మహిళ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా భరత్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 17**



నార్కెట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు శతవిధాల కృషి చేస్తానని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అన్నారు.శనివారం గ్రామంలోని ఏడవ వార్డులో వార్డు సభ్యులు జిల్లా మహేష్ తో కలిసి వార్డులో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వార్డులో సిసి రోడ్లు, మోరీలు, లైట్లు, ఎక్కడెక్కడ అవసరమో పరిశీలించి వాటి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జాన్ బీ చాంద్ పాషా,నవీన్,దుర్గేష్, నరసింహ,బుడ్డ రాములు, శ్రవణ్,చిన్న,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, కూలీల వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 19 న నల్లగొండ లో జరిపే ప్రదర్శన ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పిలుపునిచ్చారు. శనివారం నాడు రైతు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపే జీపు జాబితాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసి, కొత్త చట్టాలను రూపొందించి పెట్టుబడి దారులకు అనుకూలంగా మోడీ సర్కారు పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, జిట్ట స్వామి, పంది నరేష్, నాతి కిరణ్, మెట్టు నర్సింహా, దేశబోయిన నర్సింహా, లడే రాములు, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంత నిర్వహణకు వ్యాపారులు సహకరించాలి

**కట్టంగూర్, జనవరి 17, ప్రభాతవార్త,**

మండల కేంద్రమైన కట్టంగూర్ లో ప్రతి శనివారం జరిగే సంత నిర్వహణకు వ్యాపారులు సహకరించాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులతో కలిసి సంత నిర్వహణను పరిశీలించి వ్యాపారులతో మాట్లాడారు. వినియోగదారులకు, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా క్రయ,విక్రయాలు జరిపేందుకు వ్యాపారులు సహకరించి, వారికి కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాలకవర్గం ఆధ్వర్యంలో వ్యాపారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, ఐతగోని సైదులు గౌడ్ , పులకరం శ్రీను, యరకల శశిధర్, మైనం ఉమా అంబేద్కర్, ఏకుల సుజాత సైదులు, స్థానికులు కోమటి భాస్కర్, ఊట్కూరి సాయి, పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకి రాములు, కాపుగంటి శ్రీనివాస్, కానుగు వెంకన్న, ఎరుకల సత్తయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.






# చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో నిధులు తెచ్చి చేసిన అభివృద్ధి పనులను చూసి మున్సిపల్ ఎన్నికలలో బీహార్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓటర్లను కోరారు. శనివారం చిట్యాలలో పలు కాలనీలలో ఆయన ముందస్తు ప్రచారం నిర్వహించారు. గత రెండేళ్లుగా మున్సిపాలిటీకి తెచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగిల్ విండ వైస్ చైర్మన్ మెండే సైదులు యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, ఆవుల ఆనంద్, ఆగు అశోక్, రావుల వెంకన్న తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

**చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త**



స్థానిక శివాలయ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు తల్లి రంగా వెంకమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం వెంకమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, ఆర్య వైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, ఏర్పుల పరమేష్, రేముడాల మధు, బొబ్బల రామ్ రెడ్డి, వేలుపల్లి సందీప్, బూరుగు కృష్ణయ్య, కొసనం అశోక్, జిట్టా స్వామి తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 17** నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన అందోజు కుమారస్వామి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ సందర్భంగా 13వ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీను, స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమానికి హాజరై కుమారస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో చందు, శంకర్, మట్టిపల్లి పెద్ద రాజు, శంకర్ తదితరులు యున్నారు.

# మొబైల్ యాప్‌తో యూరియా బుకింగ్

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి ...

### వ్యవసాయ అధికారిని శ్రావణ కుమారి



**చింతపల్లి జనవరి 17ప్రభాత వార్త :** యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణం ల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేకుండా రైతులు వారికి అవసరం అయిన యూరియాను ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకొని తీసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి అన్నారు. శనివారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ.రైతులు వారికి ఉన్న సాగుభూమి ప్రకారం యూరియా తీస్కోవచ్చని కౌలు రైతులు భూమి యజమాని వివరాలు నమోదు చేసి తద్వారా యూరియా పొందవచ్చున్నారు. రైతులు తమ ఇంటి నుంచే మొబైల్ లో యాప్ ద్వారా తమకు కావలసిన యూరియా ను బుక్ చేసుకొని తమకు నచ్చిన డీలర్ ని ఎంచుకుని బుక్ చేసుకునే అవకాశం ఇచ్చిందన్నారు.బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుంది.ఐడి తో పాటు, రైతు పాసుబుక్, ఆధార్ తీసుకుని బుక్ చేసుకున్న డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చని మొబైల్ లో ప్లే స్టోర్ నుంచి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. యాప్ లో రైతు పాసుబుక్ నంబర్ నమోదు చేస్తే ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నంబర్ కి ఓటిపి వస్తుంది.దీనిని నమోదు చేసిన తర్వాత రైతుల భూమి విస్తీర్ణం, పంటల సాగు వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా బుక్ చేసుకోవచ్చున్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ది సులభంగా అందటానికి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని పీఎంకిసాన్ అమోౌంట్ పడటం కోసం ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేయించు కోవాలని రైతులకు సూచించారు. ఒకే ఐడి తో లబ్ది నేరుగా బ్యాంకు ఖాతా లోకి వస్తుంది.. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తో స్పష్టమైన గుర్తింపు రావడం వలన మోసాలు తగ్గుతాయన్నారు.రైతు గుర్తింపు కార్డు కోసం ఆధార్ కార్డు నంబర్,ఆధార్ కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్.ఫార్మర్ రిజిస్ట్రీ మీ దగ్గర లోని మీసేవ కేంద్రాల్లో లేదా మీ వ్యవసాయ విస్తరణ అధికారులు దగ్గర నమోదు చేయించుకోవచ్చని తెలిపారు. రైతులందరు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుని ఫార్మర్ ఐడి నెంబర్ పొందాలని సూచించారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యలు వెలికి తీయడంలో వార్త ముందజ

**చింతపల్లి జనవరి 17 ప్రభాత వార్త :**



అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పని చేస్తూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో వార్త క్రియాశీల పాత్ర పోషిస్తుందని చింతపల్లి బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నాగేష్ అన్నారు.శనివారం వార్త జాతీయ దిన పత్రిక 2026నూతన సంవత్సర క్యాలెండర్ ను పార్టీ శ్రేణుల తో కలిసి అయన ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వా నికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు ప్రజలందరి ఆదరాభిమా నాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో అనధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో వార్త పత్రిక అగ్ర స్థానంలో వుందన్నారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పని చేస్తూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో వార్త క్రియాశీల పాత్ర పోషిస్తుందని, ఆ సమస్యలు పరిష్కారమయ్యే క్రమంలో వార్త పత్రిక ప్రత్యేక స్థానం సాధించిందన్నారు. అదేవిదంగా వార్త పత్రిక యజమాన్యానికి సిబ్బందికి, పాత్రికేయులకు, పాఠకులకు ఆయన శుభాకాంక్షలు తెలియ జేశారు...ఈ కార్యక్రమం లో కుకడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నాళ్ళ శివ కుమార్, బొడ్డు మహేష్,సోమరాజు ప్రదీప్ కుమార్, నల్ల సైదులు,గజ్జె అభినవ్, గుండ్ల పల్లి లక్ష్మణ్, జక్కుల రమేష్, చింటు, మేకల నర్సింహా, కడారి కృష్ణ యాదవ్,తదితరులు పాల్గొన్నారు...

# ప్రజలు చట్టాలకు లోబడి నడుచుకోవాలి

**జిల్లా ఎస్పీ నరసింహ**

గ్రామంలో ప్రశాంత వాతావరణ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి

కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దు

దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

చట్టం ముందు అందరూ సమానులే





**చింతలపాలెం జనవరి 17 ప్రభాతవార్త :** ప్రజలు చట్టలకు లోబడి నడుచుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మవరం గ్రామంలో జరిగిన ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ శనివారం తమ్మవరం గ్రామానికి చేరుకొని, గ్రామస్తులతో, గాయపడిన యువకుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణ ఏర్పాటుకు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని, ప్రజలు సహకరించాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని, నిందితులకు శిక్షలు పడేలా చేస్తామన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని, నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. దాడులకు ప్రతి దాడులు చేపట్టొద్దని, చట్టంపై నమ్మకం ఉంచాలని ప్రజలకు తెలిపారు. ఎస్పి వెంట కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సైలు సందీప్ రెడ్డి, పరమేష్, నవీన్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**కట్టంగూర్, జనవరి 17, ప్రభాతవార్త,** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు, విద్యుత్ సవరణ చట్టం, విత్తనబిల్లు, విబిజి రాంజీ చట్టం, బీమా రంగంలోకి 100 విదేశీ పెట్టుబడుల అనుమతి వంటి చట్టాలను రద్దు చేయాలని కోరుతూ శనివారం మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలని సర్పంచ్ మాద మమత సైదులు గౌడ్ కు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశంలో ఇట్టి చట్టాలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రధానమంత్రి కి పంపించాలని పాలకవర్గసభ్యులనువినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంజర్ల దేవేంద్రబాబు, రాధాకృష్ణ, పులిగిల్ల సైదులు, ఉప్పలపల్లి శంకర్, చిలుకూరు సైదులు తదితరులు ఉన్నారు.



## నల్లగొండ వార్త

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి పుట్లశ్రీనివాస్**



**చింతపల్లి జనవరి 17 ప్రభాతవార్త :** వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్లశ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గడియాగౌరారం పల్లె దవాఖాన ను అయన ఆకస్మికంగ తనిఖీ చేశారు.పల్లె దవాఖనలో అందుతున్న మందుల వివరాలు,రిజిస్టర్లు, వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వ్యాధినిరోధక టీకాల వివర ములను ఎమ్ యల్ ఎచ్ పి, ఏఎన్ఎం లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లె దావఖానాకు వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని ఆదేశించారు...ఆయన వెంట దేవరకొండ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాహుల్, చింతపల్లి ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, ఎమ్ యల్ ఎచ్ పి మనీషా, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు వున్నారు..

# క్రీడాకారులకు దుస్తులు అందజేసిన గణేష్

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 17**



గ్రామీణ యువత క్రీడల పై ఎక్కువ మక్కువ చూపించి ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు అక్కనపల్లి గ్రామానికి చెందిన బెక్కంటి గణేష్. శనివారం గ్రామ క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేసి వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించారు. అక్కెనపల్లి క్రికెట్ టీం లో ఎంపికైన క్రీడాకారులు కంబాలపల్లి సతీష్ కెప్టెన్, మిడిదొడ్డి సాయి,అక్కెనపల్లి శ్రవణ్, మర్రి శ్రీనివాస్, ఏం రెడ్డి, గుండ్యాల సాయి, కన్నవేణి ఉపేందర్, దేవరకొండ శ్రీకాంత్, అభి, అక్కనపల్లి శివ, నువ్వుల మహేష్,షరీఫ్, చింటూ, తరాల వెంకన్న, రాజశేఖర్ ఎన్నికవగా వీరికి గణేష్ క్రీడా దుస్తులను అందజేసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.కార్యక్రమంలో బాకీ అర్జున్, షేక్ అబ్బాస్, చీమల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీలో చేరిక

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 17**



సిపిఎం నార్కెట్పల్లి మండల మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గాలి నరసింహ శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సమక్షంలో నల్లగొండ మగ్దుం భవన్ లో సిపిఐ లో చేరారు. సిపిఐ 100 సంవత్సరాల శతజయంతిని పురస్క రించుకొని సిపిఐ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నకిరేకల్ నియోజకవర్గ బాధ్యులు ఎల్ శ్రవణ్ కుమార్,సిపిఐ నార్కట్పల్లి మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, మండల నాయకులు వెంపటి శ్రీనివాస్, ఎస్.కె నజీర్, దేవేందర్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరి భాగస్వామ్యం అవసరం

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

జిల్లాను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నిరోధక కార్యక్రమంలో భాగంగా ఏసీపీ రాహుల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు సమాజంలోని ప్రతి వర్గం ముందుకు రావాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై సమాచారం అందించి కఠిన చర్యలు తీసుకునేలా సహకరించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, పిల్లల కదలికలు, స్నేహ వర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, వైద్యాధికారి డా. మనోహర్, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు అవగాహన సదస్సు

వలిగొండ జనవరి 17 ప్రభాతవార్త:

ఈటీవీల కాలంలో జరిగిన సర్పంచిల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు శనివారం స్థానిక శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెల 19 నుండి 23 వరకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నందున ప్రతి ఒక్కరు హాజరుకావాలని సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి కప్2026 క్రీడా పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయిలో నిర్వహించే పడతాయని తెలిపారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు, విద్యతోపాటు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్రీడా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంపీ ఓ సయ్యద్ అర్జుమన్ భాను, మండల



విద్యాధికారి భాస్కర్, ఎస్సై యుగంధర్ గౌడ్, క్రీడలకు కన్వీనర్ గంజి చండీదాస్, స్పోర్ట్స్ అథారిటీ పిడి స్వామి దాస్, క్లస్టర్ వైజ్ పీడీలు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే ముగ్గుల పోటీల లక్ష్యం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

మహిళల్లో దాగి ఉన్న శక్తిని, సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నదని యుటిఎఫ్ జిల్లా నాయకురాలు సంగు వనిత, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొలుపుల సహన అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని హనుమాన్‌వాడలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బందారు ఇందు రాణి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా మహిళల్లోని సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించేందుకు ఎస్ఎఫ్ఐ ఈ పోటీలను నిర్వహిస్తున్నదని వారు తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై హింస పెరుగుతోందని, వివక్ష ఇప్పటికీ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసమానతలపై సమష్టిగా పోరాడాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్న మహిళలకు అండగా నిలవాలని సూచించారు. విద్యార్థుల సమస్యల



పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పనిచేస్తోందని, "చదువు – పోరాడు" అనే నినాదంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని చెప్పారు. విద్యార్థులు విషయాన్ని అవగాహన చేసుకుని ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో పనిచేయడం వల్లనే తాము ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి మరింత ప్రోత్సాహం అందించాలని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కో-కన్వీనర్లు ప్రశాంతి, భబీత, హారిక, శివాని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్, ఆరే విజయ్‌కుమార్, బర్ల వెంకటేష్, అజయ్‌సింగ్, కొలుపుల సోహన్, కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఐ హెచ్ ఆర్ సి ఐ భువనగిరి జిల్లా నూతన కార్యాలయం ఘనంగా ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అర్బిఐ బోరెడ్డి అయోధ్య రెడ్డి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా భువనగిరి జిల్లా నూతన శాఖ కార్యాలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుటపు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పాల్గొని, మానవ హక్కుల ప్రాముఖ్యత, వాటి పరిరక్షణ అవసరం గురించి సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో మానవ హక్కులు అత్యంత కీలకమని, వాటి రక్షణకు ప్రతి పౌరుడు బాధ్యతగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, భువనగిరి తాసిల్దార్ అంజిరెడ్డి, ఐ హెచ్ ఆర్ సి ఐ జాతీయ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ పాల్గొని తమ సందేశాలను వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పదాధికారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నియామక పత్రాలు, గుర్తింపు కార్డులు, బ్యాడ్జిలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల రమేష్, బిజ్జాల మహేశ్, తాటిపల్లి




రవీందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలుఇటికల లావణ్య, జిల్లా కార్యదర్శిగా జి. చిన్న అంజయ్య, సంయుక్త కార్యదర్శులుగా ఎండి మజహర్, సుగ్గుల చంద్రశేఖర్‌జిల్లా న్యాయ సలహాదారులుగా షా మహమ్మద్ అఫ్జల్ బియా బాని, ఆత్మకూరు మండల అధ్యక్షులుగా కొడిమల్ల సత్యనారాయణలు ఉన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాల్వ వీరేందర్, జాతీయ కోశాధికారి సరాఫ్ రజనీష్, జాతీయ అదనపు కోశాధికారి సరాఫ్ తులసి, జాతీయ సాంస్కృతిక కమిటీ చైర్మన్ పూనమ్ శైలేంద్ర గుజరాతి, దక్షి ణ భారత అధ్యక్షులు సూరిశెట్టి శివకుమార్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగల విజయభాస్కర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వాడకట్టు శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయితా భాస్కర్‌రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు సూరిశెట్టి దుర్గా భవానిరాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ సామ శ్రీధర్, జాతీయ రాజకీయ కమిటీ చైర్మన్ వీరబొమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎం కప్ పోటీల్లో సత్తా చాటాలి

తాసిల్దార్ లాల్ బహదూర్



రామన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా జరిగే సీఎం క్రీడా కప్ పోటీల్లో మండల క్రీడాకారులు సత్తా చాటాలని స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో ఆవుల రాములు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం యువజన క్రీడా సేవల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్పు క్రీడల టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ, మండల స్థాయిలో సీఎం కప్ పోటీలు నిర్వహించి విజేతలను నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. జూనియర్ కళాశాల నుంచి స్థానిక గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై డి.నాగరాజు, ఎంఈఓ జ్యోతి, ఎంపీఓ రావుఫ్ అలీ, పీఈటి భైరబోయిన మనీ, గ్రామపంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటే రమేష్, వార్డు సభ్యులు మోటే మహేష్, సుర్వి హరిబాబు, నాయకులు ఎర్ర శేఖర్ గౌడ్, బండ లింగస్వామి, గొరిగె శేఖర్, నకిరేకంటి సుదర్శన్, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకే వార్డుల రిజర్వేషన్ ఖరారు

జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిగా పారదర్శకంగా ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ఎలాంటి సందేహాలకు తావులేకుండా ప్రక్రియ చేపట్టామని స్పష్టం చేశారు. భువనగిరి మున్సిపాలిటీ లోని 35 వార్డులకు, ఆలేరు మున్సిపాలిటీ లోని 12 వార్డులకు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లోని 12 వార్డులకు, చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 20 వార్డులకు, పోచంపల్లి మున్సిపాలిటీ లోని13 వార్డులకు, మోత్కూరు మున్సిపాలిటీ లోని 12 వార్డులకు రిజర్వేషన్ కేటాయింపులు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు లాటరీ ద్వారా నిర్ణయించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యాలెండరు ఆవిష్కరణ

**మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్లగొండ రీజియన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ ని శనివారం రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకటరత్నం, కార్యదర్శి కడియం రమేష్, 35వ వార్డు గాంధీనగర్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి దైద సత్యంలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, సంజయ్ కుమార్,



నరేష్, నాగయ్య, క్రాంతి, వెంకటేష్, శ్రీకాంత్, సందీప్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు




## మిర్యాలగూడ మున్సిపాలిటీ. ఖరారైన రిజర్వేషన్లు ఇవే

**మిర్యాలగూడ, జనవరి 17:**

రాష్ట్రంలోని మునిసిపల్ ఎన్నికలు 2026లో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ మేయర్, మునిసిపల్ చైర్మన్ల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూమున్సిపల్ చైర్మన్ గా జనరల్ మహిళ కు కేటాయిస్తూ రిజర్వేషన్ ఖరారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 48 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేశారు.1 వార్డ్ బీసీ మహిళ, 2 వార్డ్ జనరల్ మహిళ,3 వార్డు జనరల్ మహిళ,4వార్డు జనరల్, 5 వార్డు ఎస్టీ మహిళ, 6 వార్డు ఎస్టీ జనరల్, 7 వార్డు జనరల్ మహిళ, 8 వార్డు జనరల్, 9 వార్డు ఎస్సీ జనరల్, 10 వార్డు బీసీ మహిళ,11 వార్డు ఎస్సీ జనరల్, 12 వార్డు జనరల్ మహిళ,13 వార్డు జనరల్, 14 వార్డు జనరల్, 15 వార్డు ఎస్సీ మహిళ, 16 వార్డు ఎస్సీ మహిళ,17వార్డు జనరల్ మహిళ,18 వార్డు ఎస్సీ జనరల్,19 వార్డు బీసీ జనరల్, 20 వార్డు జనరల్ మహిళ,21 వార్డు బీసీ మహిళ, 22 వార్డు బీసీ జనరల్, 23 వార్డు బీసీ జనరల్, 24 వార్డు బీసీ మహిళ,25 వార్డు ఎస్టి జనరల్, 26 వార్డు బీసీ జనరల్, 27 వార్డు జనరల్ మహిళ, 28 వార్డు జనరల్, 29 వార్డు జనరల్, 30 వార్డు బీసీ మహిళ, 31 వార్డు బీసీ మహిళ, 32 వార్డు జనరల్, 33 వార్డు జనరల్ మహిళ, 34 వార్డు జనరల్ మహిళ,35 వార్డు జనరల్, 36 వార్డు బీసీ మహిళ,37 వార్డ్ బీసీ జనరల్, 38 వార్డు జనరల్ మహిళ,39 వార్డు జనరల్, 40 వార్డు జనరల్, 41వార్డు జనరల్ మహిళ,42 వార్డు బీసీ మహిళ,43 వార్డు జనరల్ మహిళ,44 వార్డ్ జనరల్, 45 వార్డు బీసీ జనరల్,46 వార్డు బీసీ జనరల్,47 వార్డు బీసీ జనరల్, 48 వార్డ్ జనరల్ మహిళకు రిజర్వు అయినట్టు అధికారులు పేర్కొన్నారు.

## గీత దాటితే చర్యలు తప్పవు



**మాడుగులపల్లి, జనవరి 17ప్రభాత వార్త**

పార్టీలో ఉంటూ, పార్టీ అభివృద్ధి కీ పనిచేయక పోగ, పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసేలా ప్రవర్తించడమే కాకుండా, గడిచిన సర్పంచ్ ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, బిఆర్ఎస్ అభ్యర్ధికీ పనిచేశారన్నా, ఆరోపణల నేపథ్యంలో, పార్టీ ఆదేశాల మేరకు మాడుగులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కర్ణం లింగయ్య, కట్టా వెంకట్ రెడ్డి జగన్నాధం, పిల్లుట్ల బక్కయ్య, కోడూరి వెంకటయ్య లను,సర్పంచ్ ఆరూరి నరేష్,కాంగ్రెస్ నాయకుల సమక్షంలో, శనివారం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న పత్రికా సమావేశం లో తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు, మంత్రాల వెంకట్ రెడ్డి, కట్టా సిద్దార్థ రెడ్డి ,పింగల్ రెడ్డి, సందీప్ రెడ్డి, వార్డు సభ్యులు సుదీర్, జానకి రాములు, శ్రీను తదితరులున్నారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు

**తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 15 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లను అధికారులుఖరారు చేశారు. సామాజిక న్యాయం, మహిళలకు ప్రాతినిధ్యంకల్పించాలనే లక్ష్యంతో ఈ రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లువెల్లడించారు. వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు ఇలాఉన్నాయి. 1వ వార్డ్ జనరల్ మహిళకు కేటాయించగా, 2వార్డ్ బీసీ కి, 3వ వార్డ్ ఎస్సీకి కేటాయించారు. 4వ వార్డ్ బీసీమహిళకు, 5వ వార్డ్ జనరలు, 6వ వార్డ్ జనరల్ మహిళకుకేటాయించారు. అలాగే 7వ వార్డ్ బీసీకి, 8వ వార్డ్ జనరల్మహిళకు, 9వ వార్డ్ జనరల్కు కేటాయింపు జరిగింది. 10వార్డ్ ఎస్టీకి కేటాయించగా, 11వ వార్డ్ జనరల్ మహిళకు,12వ వార్డ్ ఎస్సీ మహిళకు రిజర్వ్ చేశారు. మిగతా వార్డుల్లో13వ వార్డ్ జనరల్ మహిళకు, 14వ వార్డ్ జనరలు, 15వార్డ్ ఎస్సీకి కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈరిజర్వేషన్లతో మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ పార్టీల్లో చర్చలుప్రారంభమయ్యాయి. ఆయా వార్డుల్లో పోటీ చేయనున్నాశావహులు తమ వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికే తమ తమ వార్డులను సిద్ధం చేసుకున్నారు నేనంటే నేను పోటీలో ముందంజలో ఉన్నారు ఏది ఏమైనా ఈ ఎన్నికలలో పార్టీ బీఫామ్ ఉంటుంది కాబట్టి పార్టీ నుండే పోటీ చేయాలనే ఆలోచన నాయకులలో ఎక్కువగా ఉన్నది స్థానిక సంస్థ సర్పంచ్లలో పార్టీలు ఉన్నప్పటికీ పార్టీ గుర్తు రాకపోవడంతో ఏదైతే నియమి అని ఎన్ని పండింటిగా నిలబడి ఆలోచనలు ఉండేది కానీ ఈ మున్సిపల్ ఎన్నికలలో పార్టీల గుర్తులు ఉండడంవల్ల పార్టీ బీఫామ్ కొరకు ఎవరికి వారే వారి వారి నాయకులు అండదండల కోసం ఎదురుచూసుకుంటూ వారి ప్రయత్నంలో వారు ఉన్నారు ఏది ఏమైనాప్పటికీ ఆశావులకు ఏమి జరుగుతుందో ఎదురు చూడవలసిందే.

## లబ్ధిదారులకు చెక్కుల అందచేత

**మాడుగులపల్లి, జనవరి 17ప్రభాత వార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి, అత్యవసర సమయంలో, పేదలకు అనారోగ్య సమస్యల దృష్టిలో ఉంచుకొని, అందించే ఈ సహాయం పేదల పాలిట వరమని, ఈ పథకం ద్వారా అనేక మంది పేద ప్రజలు లబ్ధిపొందుతున్నారని, ఇటీవల మండల కేంద్రానికి చెందిన చాడ కమలమ్మ కు, 32500 రూపాయల చెక్కును, పెరుమాళ్ళ యల్లమ్మ కు, 53000 రూపాయల, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల కు, మండల కేంద్రంలో, శనివారం సర్పంచ్ ఆరూరి నరేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న ల చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమం లో వారి వెంట కాంగ్రెస్ నాయకులు మంత్రావెంకట్ రెడ్డి, కట్టా సిద్దార్థ రెడ్డి,సందీప్ రెడ్డి, పింగల్ రెడ్డి, వార్డు సభ్యులు సుదీర్ రెడ్డి, జానకి రాములు, శ్రీను తదితరులున్నారు.

## శ్రీరాంసాగర్ జలాలతో చెక్‌డ్యాంలు నింపుతున్నాం

**ఎమ్మెల్యే సామేలు**

**అడ్డగూడూరు, జనవరి 17 (ప్రభాతవార్త):**



యాసంగి పంటల సాగులో రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా శ్రీరాంసాగర్ జలాలతో చెక్‌డ్యాంలను నింపుతున్నామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.శనివారం బిక్కేరు వాగుపై ఉన్న ధర్మారం చెక్‌డ్యాం శ్రీరాంసాగర్ నీళ్లతో నిండి అలుగుపోస్తుండటాన్ని రైతులతో కలిసి పరిశీలించి ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, రైతుల కష్టాలు తెలుసుకున్న కారణంగానే ముందస్తు చర్యలుగా చెక్‌డ్యాంలు నింపేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. చెక్‌డ్యాంలలో నీటిమట్టం తగ్గి యాసంగిలో పంటలకు ఇబ్బందులు వస్తాయేమోనని రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో, రైతు బిడ్డగా సమస్య రాకుండా ముందుచూపుతో తీసుకున్న ఈ నిర్ణయాన్ని రైతులు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ మేకల మేరీ ఆనంద్, ఉపసర్పంచ్ కత్తుల నరేష్‌తో పాటు రైతులు ఏర్వ విజయ్‌కుమార్ రెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య, కత్తుల గంగయ్య, లాదినేని పూర్ణచందర్, దాసరి బిక్షం, తాడోజు లక్ష్మణాచారి, నీలగిరి శ్రీనివాస్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, వార్డ్ మెంబర్లకు గాంధీనగర్ వినాయక ఉత్సవ కమిటీ ఘన సన్మానం

**ఆత్మకూరు,( ఎం) ప్రభాతవార్త**



:ఆత్మకూరు మండల కేంద్రంలోని గాంధీనగర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బీసు చందర్ ధనలక్ష్మి గౌడ్ ని, మూడో వార్డు మెంబర్ పైళ్ల ప్రశాంత్ ప్రసన్నని, నాలుగో వార్డు మెంబర్ గడ్డం సతీష్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు.అలాగే సర్పంచ్ ఎన్నికల్లో బీసు చందర్ ధనలక్ష్మి గౌడ్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్ర రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చందర్ గౌడ్ మాట్లాడుతూ మూడో, నాలుగో వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, గాంధీనగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**మాడుగులపల్లి, జనవరి 17ప్రభాత వార్త**



గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు, సీఐటీయూ, డివైఎఫ్ఐ, ప్రజా సంఘాలు, ఎంఆర్పిఎస్, గ్రామ పంచాయతీ కార్మిక అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో,గజలా పురం మల్టీ పర్పస్ వర్కర్, కుక్కమూడి వెంకటయ్య ను విధుల నుంచి తొలగించారన్న ఆరోపణల మేరకు,శనివారం ధర్నా నిర్వహించి, ఎంపిఓ సంగీత కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమం గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెంల శ్రీకర్,జి పి వర్కర్స్ సంఘం మండల అధ్యక్షులు కొండేటి నర్సింహా, జక్కా నాగరాజు, తదితరులున్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలి

## తహసిల్దార్ స్రవంతి

**గరిడేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వాటి పరిధిలో పనిచేసే సిబ్బంది కృషి చేయాలని గరిడేపల్లి మండల తహసిల్దార్ స్రవంతి కోరారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జన ఆరోగ్య సమితి లక్ష్యాలను సాధించడంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల పాత్ర కీలక మైందన్నారు. ప్రభుత్వం అందించే లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు వైద్య ఆరోగ్య సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు సంబంధిత పరిధిలోని గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ ఆశా కార్య కర్తలు అన్ని జాతీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ నిరంతరం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. గ్రామాలలో బిపి షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేస్తూ సంబంధిత బాధితులకు మందులు ఇవ్వడం జరుగుతుందని, దీంతోపాటు చిన్న పిల్లలకు, గర్భిణీలకు నిర్దేశించిన విధంగా టీకాలు వేయిస్తున్నట్లు తెలిపారు. జన ఆరోగ్య సమితి కార్య క్రమం రాయిని గూడెం, తాళ్ల మల్కాపురం, కాల్వపల్లి, అబ్బిరెడ్డి గూడెం, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ



సందర్భంగా సంబంధిత గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉపసర్పంచుల చేతుల మీదుగా ఆశా కార్యకర్తలకు చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. జన ఆరోగ్య సమితి సమావేశంలో భాగంగా గరిడేపల్లి, వెంకటరాంపురం గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, వెంకటరమణ బుచ్చిబాబు, ఉప సర్పంచులు సంజీవ, సైదులను గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం నూతన సర్పంచులు ఉపసర్పంచ్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రునాయక్, ఎంపీఓ ఇబ్రహీం, హెల్త్ సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్, అంగన్వాడీ సూపర్వైజర్ ధరణి, ఏఎన్ఎం లు కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు అంజమ్మ, ఉమా, సైదమ్మ, కోటేశ్వరి, ఉపేంద్ర, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవానికి

## ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త



హుజూర్ నగర్ పట్టణం లో సొంత ఇల్లు లేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సింగిల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సిఐటియు అనుబంధ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక సోమయ్య గౌడ్ కోరారు. హుజూర్నగర్ శిల్పకళ భవన నిర్మాణ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హుజూర్ నగర్ తహసిల్దార్ బండ కవిత కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ, ఫణిగిరి గుట్ట వద్ద నిర్మించి న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను పార్టీలకతీతంగా అర్హులైన పేదవారికే దక్కేలా చూసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. దశాబ్దాలుగా సొంత ఇంటి కోసం దరఖాస్తులు పెట్టు కుని ఎంతో మంది పేదలు ఇండ్ల కోసం ఆశ గా ఎదురు చూస్తున్నా రని అన్నారు. ఇండ్ల కేటాయింపు లో మధ్య దళారుల వ్యవస్థ కమి షన్ల పర్వం మొదలైందని అలాం టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో భవన నిర్మా ణ కార్మిక సంఘం టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమర రాజు, ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి అంజయ్య, కోశాధికారి కంచు పాటి రాంబాబు ఉప్పతల వెం కన్న, ఉప్పతల నరేష్, ఉప్ప తల రామకృష్ణ, షేక్ నాగుల్ మీరా, కలకొండ వీరస్వామి, పెదతోడి శ్రీనివాస్, కూరాకుల వీర నాగేష్, జెట్టి రాములు, ము లకలపల్లి పద్మ, వేముల నాగమ్మ, నాగేంద్ర బాబు, యానం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

## మల్లు నాగార్జున రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా, కార్మిక కర్షక సమ స్యలపై నిరంతరం పోరాడే సిపి ఎం పార్టీ అభ్యర్థులను గెలిపిం చాలని సిపిఎం జిల్లా కార్య దర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం హుజూర్ నగర్ పట్టణం లో అమరవీరుల భవనం లో పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడు తూ రానున్న మున్సిపల్ ఎన్ని కల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటా లు చేసే సిపిఎం పార్టీ అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. సిపిఎం అభ్యర్థులు గెలిస్తే ప్రజా, పట్టణ సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ లో చర్చ తో పాటు కొట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. అవినీతి లేకుండా సుపరిపాలన కమ్యూనిస్టులు అందిస్తారని అన్నారు. గతంలో సిపిఎం తర పున ఎన్నికైన కౌన్సిలర్ లు నీతి నిజాయితీ గా పని చేశారని గుర్తు చేశారు ఈ ఎన్నికల్లో కలిసి వచ్చే లౌకి క పార్టీలను కలుపు



కొని జిల్లా లో 5 మున్సిపాలిటి లలో పోటీ చేస్తున్నామని, కార్య కర్తలు మున్సిపల్ ఎన్నికల కు సిద్ధం కావాలని కోరారు. సిపిఎం జిల్లా కమి టీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగా రపు పాండు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు, దుగ్గి బ్రహ్మ పాం డు నాయక్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, బాలు నాయక్,నాయకులు శ్రీలం శీను, రేపాకు ల మురళి, తురక వీర య్య, చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, ప్నాశ వెంకట నారాయణ, శీలం వెంకన్న, పాశం వీరబాబు,మీసాల వీరబాబు, పంగా వెంకటి, దుగ్గి వేణు,ఇంటి తిరప య్య, చింతకాయల మల్ల య్య, ఉప్పతల్ల గోవిందులు పా ల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఖరారు కావడంతో మొదలైన ఎన్నికల సందడి

నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల లో భాగంగా రెండవ సాధారణ ఎన్నికలకు శనివారం రిజర్వేషన్లు ఖరారు కావడంతో నేరడుచర్ల పట్టణంలో ఎన్నికల సందడి నెలకొంది, ఇప్పటివరకు చైర్మన్ పదవి రిజర్వేషన్ కోసం, వార్డుల రిజర్వేషన్ కోసం లెక్కలు వేసుకొని చర్చించుకున్న ఆయా రాజకీయ పార్టీల నాయకులు నేడు రిజర్వేషన్లు ప్రకటించడంతో ఏఏ పార్టీలతో కలిసి పోటీ చేయాలి, ఆయా సామాజిక వర్గాలను సమన్వయం చేసుకుంటూ ఏ ఏ వార్డులలో ఏ అభ్యర్థులను నిలబెట్టుకోవాలని చర్చించుకుంటున్నారు, టికెట్ కోసం ఆశిస్తున్న ఆశావాహులు తాము ఎంచుకున్న వార్డులలో టికెట్టు సాధించడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు, ఏ ఏ వార్డులలో ఏ అభ్యర్థి పోటీ చేస్తే గెలుపొందుతాడో నని ఆయా రాజకీయ పార్టీల నాయకులుఅంచనాలు వేయడంలో నిమగ్నమైనారు, రాజకీయ పార్టీల నాయకులు ఊహించిన విధంగా వార్డుల్లో



రిజర్వేషన్లు ప్రకటించడంతో ఇప్పటికే కొన్ని వార్డులలో పోటీ పై కొంతమంది అభ్యర్థుల పేర్లు పరిశీలించినట్లు సమాచారం, వార్డులలో దీటైన అభ్యర్థులను ఎంపిక చేయడం కోసం చర్చలు జరుపుతున్నారు, మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ కావడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది, వార్డులల లో పోటీ చేయదలచుకున్న అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించారు, రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందే ఎన్నికల వాతావరణం నెలకొంది

## హుజూర్ నగర్ వార్త





# నేరేడుచర్ల మున్సిపాలిటీ రిజర్వేషన్ లు ఖరారు

## మున్సిపల్ చైర్మన్ జనరల్

**నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ రిజర్వేషన్ లు ఖరారు చేశారు, మున్సిపల్ చైర్మన్ పదవి ( జనరల్), ఒకటవ వార్డ్ ( ఎస్ టి జనరల్), రెండవ వార్డ్ (జనరల్ మహిళ), మూడవ వార్డు (జనరల్), నాల్గవ వార్డు ( జనరల్ మహిళ), ఐదవ వార్డ్ ఎస్ సి (జనరల్), ఆరవ వార్డు (జనరల్), ఏడవ వార్డు (జనరల్ మహిళ), ఎనిమిదవ వార్డ్ (జనరల్ మహిళ), తొమ్మిదవ వార్డ్ ( ఎస్ సి జనరల్), పదవ వార్డ్ ఎస్ సి (మహిళ), 11వ వార్డు (ఎస్ సి మహిళ), 12వ వార్డు (బీసీ జనరల్), 13వ వార్డు ( బీసీ జనరల్), 14 వ వార్డు (జనరల్ మహిళ), 15వ వార్డు జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి

# ఘనంగా బహుమతుల ప్రధానోత్సవం

మేళ్ళచెరువు జనవరి 17 ప్రభాతవార్త:



మండలములోని రేవూరు గ్రామములో సంక్రాంతి సందర్భముగా గంగమ్మ తల్లి యూత్ మరియు కన్నెబోయిన వెంకటశ్రీను మెమోరియల్ యువతవారు నిర్వహించిన కబడ్డీ పోటీలలో ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్యయాదవ్ బహు మతులను అందచేసారు. ఈ కార్యక్రమాలలో గ్రామకార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఒరుగంటి దుర్గాభవానీ, నేరెండ్ల నరసింహారావు, నార్ల వెంకట్రావు, పంగా నాగలక్ష్మి, బూతం నరేశ్, సాధం విజయ్కుమార్, తోడిటి రామకోటమ్మ, యరకలపుడి క్రిష్ణ, పసుపు లేటి కల్పన, యరలకపుడి వెంకటగిరి, బూతం సుజాత, దొక్కా కాశయ్యతో పాటు నిర్వహకులు, గ్రామపెద్దలు, క్రీడాకారులు, అధికసంఖ్యలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రేవూరు గ్రామం అభివృద్ధి చెందాలి

మేళ్ళచెరువు జనవరి 17 ప్రభాతవార్త:



మండలములోని రేవూరు గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని రేవూరు గ్రామానికి చెందిన సత్తెనపల్లి జడ్జి సుజన్కుమార్ అన్నారు. గ్రామము లోని అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ సహకారములు అందిస్తామని అన్నారు. సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్యయాదవ్ నుసత్కరించారు. ఈ కార్యక్రమములో జగ్గయ్యపేట ప్రముఖ న్యాయవాధి శ్రీనివాసరావు, తొడిటి నాగేశ్వరరావు, అనంగి వెంకటేశ్వర్లు, హుస్సేన్, బాబితోపాటు పలువురు పాల్గొన్నారు.

## బేగంపేట శివారులో చిరుతపులి సంచారం....

### . అడుగులు పరిశీలించి నిర్ధారించిన ఫారెస్ట్ అధికారులు..

రాజాపేట, జనవరి 17, ప్రభాతవార్త



రాజాపేట మండలం బేగంపేట గ్రామ పరిసర ప్రాంతంలో చిరుత పులి అడుగులు శనివారం గ్రామస్తులు రైతులు గుర్తించారు. దీంతో ఆందోళన చెంది రెవెన్యూ ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా నీల బాలకృష్ణ, సున్నం పర్రే సమీపంలో చిరుత పులి అడుగుజాడలు ఉన్నాయి. సంఘటన స్థలానికి తహసిల్దార్ ప్రదీప్, జిల్లా ఫారెస్ట్ అధికారులు చేరుకొని అడుగులను పరిశీలించారు. ఈ కారణం చేత పులి సంచారం జరుగుతోందనే విషయంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు జగదేవపూర్ మండలం తిగుళ్ల మునిగడప వెంకటాపురం పరిసర ప్రాంతంలో పులి సంచరించిన అడుగులు రైతులు గ్రామస్తుల ద్వారా ఫారెస్ట్ అధికారులు కనుగొన్నారు. అదే పులి బేగంపేట వైపు వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ సంచరించొద్దని, ఒంటరిగా రైతులు కూలీలు వ్యవసాయ క్షేత్రాల కు వెళ్ళవద్దని సూచించారు. పులి అడుగులతో బేగంపేట గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

రాజాపేట జనవరి 17 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కే కే ఆ ర్ పౌండేషన్ చైర్మన్ కంచర్ల రామచ్చేంద్రారెడ్డి శనివారం క్రీడాదుస్తులు పంపిణి చేశారు. ఈ దుస్తులు గ్రామ సర్పంచ్ బీమగాని రూపా బాలనర్సయ్య, ఉపసర్పంచ్ బొంత సుధాకర్, విద్యాకమిటి చైర్మన్ బీమగాని కవిత, ప్రధానోపాధ్యాయురాలు బి.వసంత ల చేతులమీదుగా పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, శ్రీపతి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పి. రాజు, ఏ.సత్తిరెడ్డి, కే.రమేష్, జి. సుశీల, టీ. వీరభద్రం, కే. అమరేందరరెడ్డి, కే. నాందేవ్, కే. వరలక్ష్మి, డి.కృష్ణవేణి, డి. వినయ్ కుమార్, ఏ. సారంగపాణి,నంగునూరి. వెంకటేష్,యాదేందర్, సార్ల రాధకృష్ణ,బొంత రాజు, మహేశ్వరం భాస్కర్, పాలుగోన్నారు.

### సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించాలి

ఆలేరు, జనవరి 17,ప్రభాతవార్త:



సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎం సత్య ఆంజనేయ ప్రసాద్, తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శనివారం సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా ఆలేరు మండలంలో టార్చ్ ర్యాలీని నిర్వహించారు .అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు పిఈటి లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మి ,ఎంపీవో అనురాధ, పి ఈ టీ మధు సుధన్, మధను జోసఫ్, దూడల వెంకటేష్,పూల నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

### ఆలేరు మున్సిపాలిటీ 12 వార్డుల రిజర్వేషన్ ఖరారు.

### ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీసీ మహిళ...

ఆలేరు, జనవరి 17,ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఖరారు చేశారు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుగుణంగా ఈ రిజర్వేషన్లు ప్రకటించినట్టు తెలిపారు ఒకటవ వార్డు జనరల్ (మహిళ), రెండవ వార్డు, ఎస్సీ (మహిళ), మూడు వ వార్డు జనరల్, నాలుగు వ వార్డు జనరల్ (మహిళ), ఐదవ వార్డు బీసీ (జనరల్), అరువ వార్డు ఎస్టీ (జనరల్), ఏడవ వార్డు వ జనరల్ (మహిళ), ఏనామిది వ వార్డు బీసీ (జనరల్), తొమిది వ వార్డు ఎస్సీ (జనరల్),పదవ వ వార్డు బీసీ (మహిళ), పదకొండు వ వార్డు జనరల్, పండేండు వ వార్డు జనరల్ (మహిళ), ఈ రిజర్వేషన్ల ప్రకారం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## జి రామ్ జి చట్టాన్ని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త

జి రామ్ జి చట్టాన్ని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్ లను, జిరామ్ జి చట్టాన్ని,విద్యుత్ సవరణ బిల్లును ,,విత్తన చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కార్మిక కర్షక పోరుయాత్ర కార్యక్రమంలో భాగంగా బస్సు యాత్ర తుర్కపల్లి మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఊర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్, తూటి వెంకటేశం, కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు కొడపాక సునీత, కళాకారులు దానయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ కుమార్, గ్రామపంచాయతీ కార్మికులు నల్ల కరుణాకర్, జ్ఞానబోయిన సురేష్, జేరిపోతుల మధు, సుశీల, లావణ్య, మాధవి, పోచమ్మ, సత్యమ్మ ,రాజేశ్వరి పాల్గొన్నారు

## దూది వెంకటాపురం మాజీ సర్పంచ్ మృతి

రాజపేట, జనవరి 16 ప్రభాతవా



మ్తండలంలోని దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వస్పరి నర్సయ్య ( 80) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. దూది వెంకటాపురం గ్రామానికి 1995 సంవత్సరం నుండి 2000 సంవత్సరం వరకు సర్పంచ్ గా వ్యవహరించి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులకు వస్పరి నర్సయ్య శ్రీకారం చుట్టాడు. నరసయ్య మృతితో వెంకటాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నరసయ్య అంతిమయాత్రలో బంధుమిత్రులు, వివిధ రాజకీయపక్షాల నేతలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామానికి ఆయన చేసిన సేవలు వెలగట్టలేనిమన్నారు

## జాలలో పెరటి కోళ్ల ఉచిత పంపిణీ

రాజాపేట జనవరి 16 ప్రభాతవార్త

రాజపేట మండలంలో జాల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ మాంస పరిశోధన సంస్థ, పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభ్యున్నతి కోసం ఉచితంగా పెరటి కోళ్లను ఆ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. బసవారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది . శని వారం రోజు జాల గ్రామంలో పెరటి కోళ్ల పెంపకం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో గ్రామీణ మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించడానికి పెరటి కోళ్ల పెంపకం దోహదం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భువనగిరి పశుసంవర్ధక శాఖ పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు పెరటి కోళ్లను జాగ్రత్తగా పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని, చిన్న పిల్లలు మహిళలు వృద్ధులు పోషకాహారం మాంసము గుడ్లు తీసుకోవడం వలన పెరుగుదల ఆరోగ్యం గా ఉంటారన్నారు.ఈ సమావేశంలో 51మంది మహిళలకు 20 కోళ్ల చొప్పున,20 కిలోల దాణ, 51నీటి తొట్టెలు 51దాణ తొట్టెలు ఉచితంగా ఇచ్చారు.ఈ సమావేశంలో జాల గ్రామ సర్పంచ్ గంధమల్ల నవనీత నర్సిములు , ఉపసర్పంచులు కొల్లూరి లావణ్య, ఠాకూర్ ధనరాజేసింగ్, స్థానిక మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి, పశు వైద్య సిబ్బంది కే. రవి, కే. సిద్దులు ,టి శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## వార్త దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన ఆర్టిఐ కమిషనర్



తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండల కేంద్రంలో వార్త దినపత్రిక క్యాలెండర్ను రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ,ప్రజలకు వారధిగా వార్త పత్రిక పనిచేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల్ల వెంకటేష్.వార్డు మెంబర్స్ సోమల్ల కరుణాకర్,కోట భాగ్య లక్ష్మి విజయ్,గుండెబోయిన రమణ రమేష్, కాసరబోయిన కవిత రాజమల్లు, షేక్ నజీర్, పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు జ్ఞానేశ్వర్, నాయకులు కోట సురేష్,కోట జహంగీర్,బండారి శ్రీను, బండారి యాదగిరి, రోయ్యాల మధు, షేక్ షాదుల్ల,పుట్ట మల్లేష్, కశిరబోయిన గోపాల్, ఆవుల శ్రీనివాస్, హిరేకర్ సాయి గణేష్, పెండెం నరేష్,పల్లె వెంకటేష్, జీవిలికపల్లి బాలనర్సింహా, శ్రీనివాస్, అన్వర్ పాల్గొన్నారు

## స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి

రాజాపేట జనవరి 17 ప్రభాతవా



బొందుగుల గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ బోగడ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి వేద బ్రాహ్మణుల మాజీ ప్రభుత్వ విప్ కి ఆశీర్వాదం చేసారు. ఈ కార్యక్రమంలో బొందుగుల సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, ఉప సర్పంచ్ అబ్దుల్ ఆబిద్, మాజీ ఎంపీపీ గోపగని బాలమణి యాదగిరి గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి మార్కెట్ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు , యువకులు భక్తులు పాల్గొన్నారు,

**ఉపసర్పంచి ని పరామర్శించిన గొంగిడి సునీత :**

సింగారం ఉప సర్పంచ్ కొవ్వూరి కర్ణాకర్ రెడ్డి తల్లి అనారోగ్యంతో మరణించగా శుక్రవారంమాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మదర్ డైరీ డైరెక్టర్ సభ్యుల భాస్కర్ గౌడ్, ఎడ్ల బాలలక్ష్మి, గుర్రం నరసింహులు, కరుణాకర్ రెడ్డి, బోనాల వెంకటేష్ కర్ల బాను రెడ్డి, ఆకుల శ్రీశైలం, వార్డు సభ్యులు సింగారం బిఆర్ఎస్నాయకులు పాల్గొన్నారు.

## రఘునాథపురం లో వాలీబాల్ పోటీలు

రాజాపేట జనవరి 17 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని పల్లె ప్రకృతి వనం తెలంగాణ క్రీడా ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు జరిగాయి . ఈ పోటీలలో 18 టీంలు పాల్గొన్నారు. మూడు రోజులపాటు కొనసాగిన టోర్నమెంట్లో మొదటి బహుమతిని శంబాజీ యూత్, రెండవ బహుమతిని యువ యూత్ కైవసం చేసుకున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవంతో పాటు మొదటి విజేతకు 10000 రూపాయల నగదును, రెండవ విజేతకు 5000 రూపాయల నగదును అందజేసారు. ఈ పోటీలకు నగదును అందజేసిన దాతలు కటకం చిన్న వెంకటేశం, కటకం మధు శ్రీనివాస్ సంతోష్ రమేష్, క్రీడా సామాగ్రిని అందజేసిన మిట్ట వేణు గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వెలిశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలం లోని వెలిశాల గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండలం ఎస్సై సమక్షంలో వెలిశాల గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ అధ్యక్షతన ఆహ్వాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈసదస్సులో భాగంగా గ్రామ ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని సర్పంచ్ సూచించారు బైక్ పై ప్రయాణించేటప్పుడు ఎలిమెంట్ తప్పకుండా పెట్టుకోవాలన్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్



చేయరాదని మైనర్లకు బండి ఇవ్వద్దని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి, భీమ్జా పోలీస్ శాఖ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావాఖానలలో జన్ ఆరోగ్య సమితి సమావేశం

**.తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామ పరిధిలోని పల్లెదవాఖానలో జన్ ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి తాటిపాముల గ్రామ సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రజలు తీసుకోవలసిన ఆరోగ్య సూచనలు మరియు సలహాల గురించి, అలాగే పరిసరాల పరిశుభ్రత మరియు బీపీ, షుగర్ ఉన్న వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు అలాగే ఆశా కార్యకర్తలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల చేత చీరలు (యూనిఫార్మ్) అందజేయడం



జరిగింది. ఈ కార్యక్రమములో పల్లెదవాఖాన డాక్టర్ ఎన్. సంజీవన్ నాయక్, ఉప సర్పంచ్ బోనాసి ఎల్లమ్మ, మరియు వార్డు సభ్యులు పేరుమాండ్ల రాజేష్ మరియు నాయిని మహేష్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో చనిపోయేవారి కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారే ఎక్కువ

జాగ్రత్తగా వాహనాలు నడపాలి.

అతివేగం, అజాగ్రత్త వల్ల అధిక ప్రమాదాలు.

ఎస్పీ నరసింహ



**. సూర్యాపేట, జనవరి17, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రతిఒక్కరూ సురక్షి తంగా గమ్య స్థానాలకు చేరుకోవలనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు ల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం మహా ఉద్యమంగా నిర్వహిస్తున్నామని ఎస్పీ నరసింహ తెలిపినారు. ఆర్టీసీ డ్రైవర్లకు, లారి అశోషియేషన్ వారికి, టాక్సీ డ్రైవర్లకు, అంజనాపురి జంక్షన్, అంబేద్కర్ కాలనీ జంక్షన్ వినియోగదారులకు ఆర్టీసీ డిపో కార్యాలయం నందు నిర్వహించిన రోడ్డు భద్రత, అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమానికి ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు హాజరై మాట్లాడారు. జీవితం చాలా విలువైనది, జీవనానికి మరణానికి సార్థకత ఉండాలి భారతదేశంలో దేశ రక్షణలో మరణించే వారికంటే రోడ్డు ప్రమాదాల బారిన మరణించే వారి సంఖ్య అధికంగా ఉంటుంది అన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్ధంతరంగా మరణిస్తే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, తల్లిదండ్రులకు తోబుట్టువులు దుఃఖాన్ని మిగులుస్తున్నారు అన్నారు. అర్వపల్లి వద్ద జరిగిన కారు ప్రమాదాన్ని గుర్తు చేశారు, విధుల నిర్వహణలో పోలీసు సోదరులు రోడ్డు ప్రమాదాల బారినపడి చనిపోయిన సందర్భాలు గుర్తు చేశారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ప్రయాణికులను సురక్షి తంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో వాహన డ్రైవర్ల పాత్ర కీలకంగా వుంటుందని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన అరైవ్ అ్యలైవ్కార్యక్రమములో పౌరులు, ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు భాగస్వామ్యం కావాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సి న ముందస్తూ జాగ్రత్త చర్యలతో పాటు పాటించాల్సి న ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు చేయకూడని పనులపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆర్టీసీ ఉద్యోగులకు వివరించారు. దేశంలో ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందని, దీని కారణంతో ఎంతోమంది రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం పొందటం కారణంగా కొన్ని కుటుంబాలు రోడ్డు పడ్డాయని అన్నారు. నేటి యువత చెడు అలవాట్లు గురై బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపినారు, రోడ్లపై సూచిక బోర్డులను అనుసరించాలి, వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు, అతివేగంగా వెళ్ళవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అని కోరారు. రోడ్డు ప్రమాదాలు దుఃఖం మిగిల్చాయి అని భావోద్వేగం ఐన రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలు. రోడ్డు ప్రమాదాలు జరిగి తోబుట్టువులని కుటుంబ పెద్దలను కోల్పోయిన వారు మాట్లాడుతూ చాలా ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు ప్రమాదాల వల్ల మేము నష్టపోయామని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్థోపెడిక్ డాక్టర్ కార్తీక్, ఎస్సైలు సాయిరాం ఏడుకొండలు మహేందర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్

**జాజిరెడ్డిగూడెం, జనవరి 17 (ప్రభాత వార్త):**

అర్వపల్లి మండల కేంద్రం శివారు ముదిరాజ్ కాలనీ వద్ద జాతీయ రహదారి 365బిపై శనివారం ఉదయం జరిగిన కారు రోడ్డు ప్రమాదం స్థలాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు, కారణాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పూర్తి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. అజాగ్రత్తగా వాహనం నడపడం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం వల్ల ప్రమాదం సంభవించి ప్రాణనష్టం జరిగినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని, రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపడుతూ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేగ నియంత్రణ సూచికలు, గ్రామ హద్దు బోర్డులు, ప్రమాద స్థల సూచికలు, లైటింగ్, మలుపు సూచికలు ఏర్పాటు చేయాలని రహదారి నిర్వహణ అధికారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, మత్తులో వాహనాలు నడపకూడదని, అతివేగం నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సై సైదులు, అర్వపల్లి తహసీల్దార్ శ్రీకాంత్, రవాణా శాఖ అధికారులు, రహదారి నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



## ఆశాలకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్.



**తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో శనివారం నాడు ఆరోగ్య కార్యకర్తలకు గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ యూనిఫామ్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విలేజ్ డాక్టర్, ఉప సర్పంచ్ గారు, వార్డు సభ్యులు , గ్రామపంచాయతీ కార్యదర్శి , భీమ్జా తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఉపాధ్యాయినీలకు నివాళులు



**తుంగతుర్తి . జనవరి 17. ప్రభాతవార్త.**

జాజిరెడ్డిగూడెం శివారులో రోడ్డు ప్రమాదంలో శనివారం మృతి చెందిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ ఓ కల్పన, రావులపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి ల చిత్రపటాలకు తుంగతుర్తి సర్పంచ్ మల్లె పాక సాయి బాబా, ఎం ఈ ఓ బోయిని లింగయ్య, తుంగతుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయురాళ్ళ మృతి చెందడం విచారకరమని అన్నారు.

## ఉపాధ్యాయురాళ్ళ మృతితో మండలంలో విషాద ఛాయలు





**తుంగతుర్తి . జనవరి 17. ప్రభాతవార్త.**

సెలవులు ముగియడంతో శనివారం పాఠశాలల పునః ప్రారంభం నల్గొండ నుంచి తుంగతుర్తి మండలం లోని వివిధ పాఠశాలలకు చెందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ముగ్గురు ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఎస్ఓ తో నలుగురు కలిసి ఒకే కారులో పాఠశాలకు వస్తున్నారు. ఈ క్రమంలో జాజిరెడ్డిగూడెం శివారులోకి రాగానే కారు అదుపుతప్పి బోల్తాపడడంతో ఎస్ ఓ కల్పన (43 ) అక్కడికక్కడే మృతి చెందింది. రావులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి (48 )ని చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది . అలాగే మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం ప్రవీణ్ కుమార్, అన్నారం జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం సునీత రాణి లకు తీవ్రమైన గాయాలు కావడంతో మండలంలో నీ పాఠశాలలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# కొనసాగుతున్న అరెస్టుల పర్వం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో సంచలనం సృష్టించిన నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణం రోజుకో మలుపు తిరుగుతోంది. భూఆక్రమణలు, తప్పుడు పత్రాలు, నకిలీ సంతకాలు, ఫోర్జరీ రిజిస్ట్రేషన్ల వ్యవహారాలు ఏమైనా చోటు చేసుకున్నాయన్న కోణంలో విచారణ అధికారులు అంతర్గతంగా ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది . నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాత పోలీసు, రెవెన్యూ, విజిలెన్స్ శాఖలు సంయుక్తంగా దర్యాప్తు వేగవంతం చేశాయి. గత వారం నుంచి వరుస అరెస్టులతో అక్రమార్కుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.అరెస్టుల పరంపర...ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, ఇందులో మధ్యవర్తులు, దళారులు, ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు, కొందరు మాజీ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది ఉన్నట్లు సమాచారం. మరికొంత మంది కీలక వ్యక్తుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ఆస్తుల గుర్తింపు ప్రక్రియ...జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు అనుమానాస్పద ఆస్తుల జాబితాను సిద్ధం చేశారు. గ్రామాల వారీగా భూముల రికార్డులు, పాత పట్టాదారు పాస్‌బుక్కులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఆధార్ అనుసంధానం వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అడ్డగోడూరు మోత్కూరు మండలాలు మినహా మిగిలిన 15 మండలాల్లో నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణం చోటుచేసుకుంది. ఇటీవల ఆయా మండలాల పరిధిలోని తాసిల్దార్ ఫిర్యాదుల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో అక్రమాలకు శ్రీకారం చుట్టిన అక్రమార్కులపై కేసులు నమోదు అయ్యాయి. యాదాద్రి జిల్లాలో రాజపేట మండలంలో 344 డాక్యుమెంట్లలో సుమారుగా 68 లక్షల 11 వేల ,729 రూపాయలు, చౌటుప్పల్ మండలంలో 237 డాక్యుమెంట్లలో ఒక కోటి 15 లక్షల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు గండిపెట్టి స్వాహ చేశారు. జిల్లాలో సుమారుగా రూ.3.70 కోట్ల నిధులను అక్రమార్కులు దారి మళ్లించారు. ఇప్పటికే యాదాద్రి జిల్లా చెందిన పసునూరి బసవరాజు (32) , జెల్లాపాండు (46), మహేశ్వరం గణేష్ కుమార్(39),ఈగజులపాటి శ్రీనాథ్ (35, దుంపలకిషన్ రెడ్డి (29) ,,దశరథ మేఘావత్ (28) ,జిల్లా,నారాభానుప్రసాద్ (30),గోపగాను శ్రీనాథ్ (32) ,ఒగ్గు కర్ణాకర్ (42) శివకుమార్ (33) ,అలేటి నాగరాజు (32) వరంగల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. శనివారం తుర్కపల్లి ,చౌటుప్పల్ మండలాల్లో అక్రమాలకు పాల్పడ్డ పలువురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం స్థానిక పోలీసులు కోర్టుకు తరలించారు.




## పిల్లలకు గుడ్లు పంపిణీ



**. తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని మొండి చింత తండ గ్రామపంచాయతీ పరిధిలోగల అంగన్వాడి కేంద్రంలో ఎం టి ఎఫ్ ఏడు నెలల గుడ్లు మూడు సంవత్సరాలు గల పిల్లలకు పోషకాహారం పంపిణీ చేశారు గర్భిణీ బాలింతలకు రోజుకు ఒక గుడ్డు పంపిన చేయాలని గ్రామ సర్పంచ్ లావుడియా శ్రీలత బాలాజీ నాయక్ చేతుల మీదున్న పంపిణీ చేశారు అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో మీటింగు నిర్వహించి పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందియాలని సూచించారు ఇబ్బందిని తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి కిరణ్ అంగన్వాడి టీచర్స్ ఎల్ మంగా భాయ్ డి నీలమ్మ ఆయాలు అంబాలి సత్తెమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరన

**బీబీనగర్, జనవరి 17 ప్రభాతవార్త:**



నూతన సంవత్సరం 2026 వార్త యాదాద్రి భువనగిరి జిల్లా క్యాలెండర్ ను శనివారం సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ ఆవిష్కరించారు. మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో శనివారం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్త దినపత్రిక నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందాడి భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కొమ్మాల గ్రామంలో మౌలిక వసతులపై యువత వినతి



**జాజిరెడ్డిగూడెం, జనవరి 17 (ప్రభాత వార్త):**

కొమ్మాల గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం మరియు బతుకమ్మ ఘాట్ ఏర్పాటు విషయంలో జరుగుతున్న జాప్యంపై గ్రామ యువత ఆందోళన వ్యక్తం చేస్తూ స్థానిక గ్రామ సర్పంచి కే. శ్రీనివాస్, వార్డు సభ్యులు మరియు గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ సమగ్ర మురుగు కాలువల వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో వర్షాకాలంలో రోడ్లు జలమయమవుతూ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితి ఆరోగ్యం, పరిశుభ్రతతో పాటు గ్రామ సమగ్ర అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని పేర్కొంటూ వెంటనే మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కొమ్మాల గ్రామంలో బతుకమ్మలను వదిలే చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణం ఇంకా ప్రారంభం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బతుకమ్మ పండుగ సమయంలో మహిళలు, చిన్నారులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని వివరించారు. వచ్చే బతుకమ్మ పండుగకు ముందే ఘాట్ నిర్మాణం పూర్తి చేయాలని విన్నమంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కే. శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి నారాయణమూర్తి, తాండూరి రామకోటి, బౌరోజు ఉపేందర్, ప్రవీణ్, శంకర్, వేణు, అవిలేను, జలేందర్, నరసింహ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫారాలు పంపిణీ



**తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నాడు ఆరోగ్య ఆశ వర్కర్లకు ఆ గ్రామ శసర్పంచ్ చిరంజీవి నాయక్ యూనిఫామ్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవి గ్రామపంచాయతీ కార్యదర్శి సరిత గ , ఏఎన్ఎం రజిని ఆశ వర్కర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి



**భువనగిరి రూరల్ జనవరి 17 ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీకి ప్రతి కార్యకర్త ఉత్సాహంగా పనిచేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని భువనగిరి మండల అధ్యక్షులు చిర్కా సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ అధ్యక్షుల పని తీరు మెరుగుపడాలని గ్రామంలో బూత్ అధ్యక్షుల మార్పు చేర్పులు, నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రధాన మంత్రి పార్లమెంటరీ (కెల్ మహోత్సవం) విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అభియాన్ కన్వీనర్ వడ్డేబోయిన వెంకటేష్, కో కన్వీనర్ భువనగిరి సిద్దు. జిల్లా నాయకులు బబ్బురి సురేష్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్. సీనియర్ నాయకులు మట్ట ఆంజనేయులు గౌడ్.యనబోయిన మహేష్, బబ్బురి శంకర్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**.నూతనకల్... జనవరి 17 ప్రభాతవార్త.**



.మండల పరిధిలోని అలుగునూరు గ్రామం నుండి లింగంపల్లి ఎక్స్ రోడ్డు నుండి పెదనెమిల గ్రామం వరకు గ్రామ సడక్ యోజన నిధుల ద్వారా జరిగే రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అధికారులను ఆదేశించడంతో రోడ్డును సంబంధించిన అధికారులు ఎస్ సి ఈఈ ,డి ఈ, ఏఈ లు ఇటీవల పరిశీలించారు.రోడ్డు పనులు పూర్తి చేయుటకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసినట్లు, వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.గత వర్షాకాలంలో రోడ్డు చాలా ఇబ్బందిగా మారిన తరుణంలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో కంకర,మట్టి పోయించి గ్రామ ప్రజలకు ఇబ్బందిని కలగాకుండా చేశారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బిద్ది శనివారం తెలిపారు రోడ్డుతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు తమ కృషి వల్లే వచ్చిందని అసత్య ఆరోపణలు మానుకొని స్థానిక ఎమ్మెల్యే కృషితోనే రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు..

## కబడ్డీ టోర్నమెంట్లో సత్తా చాటిన కేంద్రీయ పాఠశాల విద్యార్థులు



**మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన కబడ్డీ ఇన్విటేషన్ టోర్నమెంట్లో మిర్యాలగూడ కేంద్రీయ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. టోర్నమెంట్లో మొత్తం10 జట్లు పాల్గొనగా పాఠశాల జట్టు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థును పాఠశాల ప్రిన్సిపాల్ కర్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సునీల్, పి.ఇ.టి. సతీష్, శ్రీను తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు

**మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాత వార్త**

పొదుపు సంఘాల మహిళలు వడ్డీలేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మెప్మా డైరెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపాలిటీ పరిధిలో పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే చెక్కుల పంపిణి కి మహిళా సంఘాల సభ్యులందరూ హాజరై వడ్డీ లేని రుణాల చెక్కులు తీసుకోవాలని కోరారు.

## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన మహా అన్నదానం

**మేళ్ళచెరువు జనవరి 17 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోధాభూనీళ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయములో శనివారం ధనుర్మాస ఉత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా భారీ స్థాయిలో మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. శనివారం సంధర్భముగా సహస్రనా మార్చనలు, పల్లకీసేవలు ఘనంగా జరిగాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయములో అభిషేకములు, కుంకుమార్చనలు, విష్ణు సహస్రనామ పారయాణములు, దైవనామస్మరణ భజనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో దాతలు, అర్చకులు, ధర్మకర్తలు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈనెల 21న కొబ్బరికాయల విక్రయానికి బహిరంగ వేలం

**మేళ్ళచెరువు జనవరి 17 ప్రభాతవార్త:**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం జరిగిన సమావేశంలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సంధర్భము గా 5రోజుల కళ్యాణమహోత్సవముల బ్రహ్మోత్సవ తిరునాళ్ళ జాతర కార్యక్రమాల సందర్భము గా ఆలయ ప్రాంగణములో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు హక్కు పొంది బహిరంగవేలంపాటను ఈనెల 21న నిర్వహిస్తామని అన్నారు. ఆసక్తి, శ్రద్ధ కలవారు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలంపాటలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కొంకపాక శివవిష్ణువర్చనశర్మ, శివధనుంజయశర్మ, కూర్రెడ్డి కొండారెడ్డి, అంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:**




పోరాటాల ఖిల్లా ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ పార్టీ శత వసంతాల భారీ బహిరంగ సభకు హుజూర్నగర్ నియోజక వర్గం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లా వుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటే శ్వర్లు కోరారు. శనివారం హుజూ ర్ నగర్ పార్టీ కార్యాలయంలో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను నాయకు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కమ్యూనిజమ్ ప్రజల పక్షమ ని పేద కార్మిక కర్షక వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబా ల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్య నారా యణ, జక్కుల రమేష్, యల్లా వుల రమేష్, మామిడి వెంకయ్య జడ వెంకన్న, చెన్న బోయిన సైదులు,గౌతమ్ తదిత రులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు గిరి ప్రదక్షిణం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 17** అరుణాచల గిరి ప్రదక్షిణతో సమానంగా చెరువుగట్టు గిరి ప్రదక్షణ ఫలితం ఇస్తుంది అని భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్నటువంటి శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర దేవస్థానం గిరి ప్రదక్షిణను విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నేడు ఆదివారం అమావాస్య సందర్భంగా ఉదయం 6 గంటలకు చెరువుగట్టు గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభం అవుతుంది కావున భక్తులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా ధర్మచార్య సంపర్క ప్రముఖ ఉందేహాల ప్రకాష్ రెడ్డి కోరారు.

## నర్సరీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**గరిడేపల్లి జనవరి 17, ప్రభాతవార్త :**



మండలాలలో నిర్వహిస్తున్న నర్సరీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోదాడ క్లస్టర్ ఏపీ డి యామిని అన్నారు. గరిడేపల్లి మండలంలోని గరిడేపల్లి, ఎల్బీనగర్, అప్పన్నపేట, కోదండరామపురం గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న నర్సరీలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలలో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహించవద్దని, నాణ్యమైన మొక్కలను అందించే విధంగా నర్సరీలను తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. నర్సరీలలో మొక్కల పెంపకం పై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవో లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన పశువుల షెడ్లను ఆమె సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, ఎంపీఓ ఇబ్రహీం, ఏపీవో సురేష్,, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో విజేత పానుగోడు

**గరిడేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పొనుగోడు లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పొనుగోడు గ్రామానికి చెందిన జట్టు విజేతగా నిలిచింది. గెలుపొందిన పిసిసి పొనుగోడు జట్టుకు ప్రథమ బహుమతి జె పి ఆర్ ఫౌండేషన్ దాత శ్రీనివాస్ రెడ్డి అందించిన 30 వేల 16 రూపాయలను, షీల్డ్ ను గ్రామ సర్పంచ్ కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద రెడ్డి శనివారం అందజేశారు. ద్వితీయ బహుమతిని పొనుగోడుకు చెందిన జట్టు విజయం సాధించగా కేజీ ఫౌండేషన్ దాత సర్పంచ్ కటకం వేణు 20వేల 16 తో పాటు షీల్డ్ ను అందించగా ద్వితీయ బహుమతి పొందిన జట్టుకు అందించారు. తృతీయ బహుమతిని మినీ వర్మ జట్టు గెలుచుకోగా, నాల్గవ బహుమతిని మల్లారెడ్డిగూడెం విజయం సాధించగా, ఐదవ బహుమతిని మునగాలకు చెందిన క్రికెట్ జట్టు గెలుచుకుంది. విజయం సాధించిన జట్లకు నగదు బహుమతి, షీల్డ్ లను బహూకరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**హుజూర్ నగర్ టౌన్ జనవరి17, ప్రభాతవార్త :** నాడు 16 సంవత్సరాల క్రితం 10 వ తరగతి లో కలిసి చదువుకు న్న విద్యార్థులంతా ఒకే చోట కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకొని సరదాగా సందడి చేశారు. శనివారం పట్టణం లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో హుజూర్ నగర్ కృష్ణవేణి పాఠశాలలో 20092010 లో పదవ తరగతి చదువుకున్న 40 మంది కి పైగా పూర్వ విద్యార్థులు చాలా సంవత్సరాల తర్వాత కలిసి నాటి పాఠశాలలో అప్పటి రోజు లను మరోసారి గుర్తు చేసుకుని తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయు లను పిలుచుకొని వారిని ఆత్మీయముగా పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేసి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కృష్ణారావు, విజయలక్ష్మి, రజనీ కాంత్, రామకృష్ణ, రోషయ్య, వీరస్వామి, ఓంకార్, శ్రీకాంత్, పద్మ లు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తుంచు కొని ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి ఆహ్వానించడం ఎంతో సంతోషా న్ని ఇచ్చిందన్నారు. ఈ కార్య క్రమంలో నాటి పూర్వ విద్యార్థు లు పాల్గొన్నారు.



## ఖరారైన హుజూర్ నగర్ మున్సిపాలిటీ రిజర్వేషన్‌లు

**మున్సిపల్ చైర్మన్ పీఠం బిసి జనరల్**



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త :** త్వరలో నిర్వహించబోయే హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వార్డు సభ్యుల రిజర్వే షన్ లు శనివారంసూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల నిర్ధారణ సమావేశంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఖరారు చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కాగా, ఒకటవ వార్డ్ ( జనరల్ మహిళ), రెండవ వార్డ్ ( జనరల్ మహిళ), 3 వ వార్డు ( బీసీ మహిళ ), 4 వ వార్డు ( జనరల్ మహిళ), 5 వ వార్డ్ (బీసీ మహిళ గా ), 6 వ వార్డు (జనరల్ మహిళ), 7వ వార్డు (బీసీ మహిళ), 8 వ వార్డ్ (జనరల్ మహిళ), 9 వ వార్డ్ ( జనరల్), 10 వ వార్డ్ (బీసీ జనరల్ ), 11వ వార్డు (జనరల్), 12వ వార్డు ( ఎస్సీ మహిళ), 13వ వార్డు ( ఎస్సి మహిళా), 14 వ వార్డు ( ఎస్సి మహిళ), 15వ వార్డు ఎస్టీ జనరల్ కు అలాగే 16 వ వార్డ్ (జనరల్ మహిళ )17 వ వార్డ్ జనరల్ మహిళకు రిజర్వ్ చేయబడగా అలాగే 18 వ వార్డు (జనరల్ ) గా, 19, 20, 21వ వార్డులు (బీసీ జనరల్) గా రిజర్వు చేసారు. 22 వ వార్డ్ బీసీ మహిళ, 23 వ వార్డ్ జనరల్ మహిళ గా, 24, 25 వార్డ్ లు జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఇక 26 వ వార్డ్ బీసీ మహిళకు, 27 వ వార్డ్ జనరల్ కాగా, 28వ వార్డు ఎస్సి జనరల్ కు రిజర్వ్ చేశారు. కాగా ఈ ము న్సిపాలిటీ ఎన్నికలకు సంబంధిం చి రెండు మూడు రోజుల్లో అధి కారిక నోటిఫికేషన్ రానున్నదని సమాచారం.

## శంకర్ ను పరామర్శించిన భరత్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 17**



నార్కెట్పల్లి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన వాకాటి శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళుతున్నారు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భరత్ కుమార్ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం పొందేందుకు తన వంతు సహాయం కూడా అందజేస్తానని అన్నారు ఆయన వెంట ఏడో వార్డు సభ్యులు జిల్లా మహేష్ పదో వార్డు సభ్యులు జాన్ బి చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

## విద్యతోపాటు యువత క్రీడలలో రాణించాలి

**మల్యాల /ప్రభాతవార్త**



యువత విద్యతో ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా , క్రీడారంగంలో కూడా రాణించాలని పోతారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటే అరుణ్ కుమార్ అన్నారు, మల్యాల మండలం పోతారం గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రోత్సాహంతో గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా మాట్లాడారు, ఈ సందర్భంగా, క్రికెట్ మ్యాచ్ లో మొదటి బహుమతి గుడిదెల నరహరి టీం, రెండవ బహుమతి గజ్జల శశి టీం లకు కంటే అమిత్ కుమార్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు, కార్యక్రమంలో యువకులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు పాల్గొన్నారు

# బోరెడ్డి అయోధ్య రెడ్డి చొరవతో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం

**తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి చొరవతో తుర్కపల్లి మండల కేంద్రంలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం అన్నారు. మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడత కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇండ్లపైకి దూసుకురావడం, పంటలను నాశనం చేయడం ,పిల్లలు, వృద్ధులను భయభ్రాంతులకు గురి చేయడం, అనేక సమస్యలతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని, ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించే నిర్మూలించే దిశగా గ్రామానికి చెందిన ఆర్టీఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని కోరగా ఆయన చొరవతో కోతులను పట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కోతులను పట్టే సమయంలో అధికారులు, సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఇలాంటి అవరోధాలు జరగకుండా సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామ అభివృద్ధి ప్రజల భద్రతా శాంతియుత జీవనానికి ఇలాంటి సమస్యల పరిష్కారం అత్యంత అవసరమని ప్రజల సమస్యలపై స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, వార్డు సభ్యులు సోమల్ల కరుణాకర్, కోట భాగ్య లక్ష్మి విజయ్, గుండెబోయిన రమణ రమేష్, కాసరబోయిన కవిత రాజమల్లు, షేక్ నజీర్, పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, నాయకులు కోట సురేష్, కోట జహంగీర్, బండారి శ్రీను, బండారి యాదగిరి, రోయ్యాల మధు, షేక్ షాదుల్ల, పుట్ట మల్లేష్, కశిరబోయిన గోపాల్, ఆవుల శ్రీనివాస్, హిరేకర్ సాయి గణేష్, పెండెం నరేష్, పల్లె వెంకటేష్, జీవిలికపల్లి బాలనర్సింహా, శ్రీనివాస్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు అన్నారు

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన భరత్

**రాజాపేట జనవరి 17 ప్రభాతవార్త**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం పురస్కరించుకొని శనివారం రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన పాండవుల భారత్ గౌడ్ మురళి ముదిరాజ్ రాధాకృష్ణలు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.

# కొనసాగుతున్న గ్రామస్తుల నిరసన దీ క్ష



**ఆలేరు, జనవరి 16, ప్రభాతవార్త:**

బహదూర్‌పేట గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధి నుండి తొలగించి, గ్రామపంచాయతీగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్ష శనివారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన దీక్షకు అఖిలపక్ష నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం గ్రామస్తులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ, బహదూర్‌పేటను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్‌కు అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ వి. ఆంజనేయులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, బి ఆర్ ఎస్ సినియర్ వట్టిపల్లి మొగలి మల్లయ్య, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు బీదని కొమ్మురయ్య, దొంతుల సరేష్, పల్లె మహేష్, ఎన్ యు ఎస్ ఐ పట్టణ అధ్యక్షులు ఉతా పవన్, ముద్దపాక విజయ్, ఖమ్మంపల్లి నరేష్, బీదని మహేష్, కోరుటూరి పద్మ, కర్రే యాదమ్మ, పల్లె రేణుక, దొంతుల అలివేలు, కుండే సత్తమ్మ, కుళ్ళ బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

**ఆలేరు, జనవరి 17, ప్రభాతవార్త:**

రైతు భరోసా నిధులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని శార్వనపురం గ్రామ సర్పంచ్ మొగులగాని నర్సయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు సీఎంగా ఉన్న సమయంలో రైతు బంధు పథకం కింద ప్రతి ఆరు నెలలకు ఒకసారి వర్షాకాలంలో జూన్‌లో, యాసంగి కాలంలో డిసెంబర్‌లో సమయానికి నిధులు విడుదల అయ్యేవని తెలిపారు. దీనివల్ల రైతులకు పెట్టుబడుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సాగు చేసుకునే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు బంధు పథకానికి రైతు భరోసా అని పేరు మార్చి, నిధులను సమయానికి విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. యాసంగి సీజన్‌లో వరి నాట్లు దాదాపు 90 శాతం పూర్తైనప్పటికీ, ఇప్పటివరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



లేనిపక్షంలో రైతులందరినీ కలుపుకొని ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆలేరు మండల సర్పంచులు వడ్ల శోభన్‌బాబు, ఎ.సి. రెడ్డి మంజుల, పరిదె మమత, బెదరబోయిన యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ యు టి ఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ



**తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్సీ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ,డైరీ ని ఎంఈఓ పుల్లెల మంజూషా రాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కేతావత్ రవీందర్ నాయక్, రాంపల్లి శ్రీనివాస్, పత్తి బాలమణి, చల్ల స్వరూపారాణి, బండారి సత్యం, లక్కు సుజాత, ఉపాధ్యాయులు భిక్షమయ్య, శ్రీనివాసరెడ్డి ,భాశెట్టి విష్ణు, భూపతి వెంకన్న ,చింతపండు విజయ్ కుమార్, సి ఆర్ పి లు పెద్దాకుల భాస్కర్ , గుగులోతు చందర్ పాల్గొన్నారు

# పశువులు జీవాలు ఇంటి వద్దకు తెచ్చుకోవాలని డప్పు చాటింపు

**రాజాపేట, జనవరి 17 ప్రభాతవార్త**

రాజపేట మండలం బేగంపేట గ్రామ శివారులో పులి సంచరిస్తున్న జాడలు నిర్ధారణ కావడంతో వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులు జీవాలను ఇంటికి తెచ్చుకోవాలని బేగంపేటలో డప్పు చాటింపు చేశారు. శనివారం రాత్రి తహసీల్దార్ ప్రదీప్ ఆదేశాల మేరకు సర్పంచి, జిపిఓ లు డప్పు చాటింపు వేయించారు. వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దని, రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలపై సైకిళ్లపై ప్రయాణించొద్దని సూచించారు. ఆదివారం ఉదయం జిల్లా ఫారెస్ట్ అధికారులు పరిసర ప్రాంతాన్ని గాలింపు చేయనున్నట్లు చెప్పారు

# సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయండి



**.చిలుకూరు, జనవరి 17, ప్రభాతవా**

భ్తారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలను ఖమ్మంలో నేడు జరుగు ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలోని డిఎం భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది ప్రాణ త్యాగాలతో 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పార్లమెంటులో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు నినదించి సాధించుకోవడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఖమ్మం నగరంలో భారీ ప్రదర్శనకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి షేక్ సాయిబెల్లి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ షేక్ జానీ పాషా కందుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎంఈఓ ను సన్మానించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు



**తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన పుల్లెల మంజూష రాణిని శనివారం మండల లో పనిచేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మండల స్థాయి విద్యా ప్రమాణాలు పెంచుటకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఇతర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో టిఎస్ జిహెచ్ఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కెతావత్ రవీందర్ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ రాంపల్లి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పత్తి బాలమని, చల్ల స్వరూపారాణి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం, లక్కు సుజాత ,ఉపాధ్యాయులు బోళ్ల శ్రీనివాస్ రెడ్డి, భాశెట్టి విష్ణు, భూపతి వెంకన్న ,చింతపండు విజయ్ కుమార్, సి ఆర్ పి లు పెద్దాకుల భాస్కర్, గుబులోతు చందర్, ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాస్, నమిత ,జహంగీర్ పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి

**నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త :**

మండలంలోని ఎకలాస్కాన్ పేట తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారము గ్రామసభ జరిగింది. సర్పంచ్ దారపునేని వరలక్ష్మి వెంకటరమణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తండాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పరిశుభ్రత, మంచినీటి సరఫరా, గ్రామ పరిపాలన వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, గ్రామపంచాయతీ పక్కా భవన నిర్మాణము తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. గృహ జ్యోతి పథకంతో ఎంతో మంది పేదలకు ఉచిత విద్యుత్తు పొందే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్లు లోపు విద్యుత్తు ఉపయోగించుకున్న వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది అన్నారు. ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు ప్రమీల వార్డు సభ్యులు అమ్రు, కౌసల్య, కార్యదర్శి శోభన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు కేటాయింపు

**అభ్యర్థిత్వం ఖరారుకై పెరగనున్న పోటీ**

**అభ్యర్థుల ఖరారుపై రాజకీయ పక్షాల ఫోకస్**

కోదాడ, జనవరి 17, ప్రభాతవార్త:



త్వరలో జరగనున్న మునిసిపాలిటీ ఎన్నికలకు వార్డు కౌన్సిలర్లు చైర్మన్ పదవులకు సంబంధించి శనివారం రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. చైర్మన్ స్థానం జనరల్ మహిళకు రిజర్వేషన్ల ప్రకారం కేటాయించబడినట్లు అధికారులు తెలిపారు. కోదాడ మునిసిపాలిటీగా 2014లో ఏర్పడగా మొదటి చైర్మన్ బిసి మహిళకు రిజర్వు కాగా, రెండవ దఫా 2020లో జనరల్ మహిళకు, 2026 ఎన్నికలకు జనరల్ మహిళకు కేటాయించడంతో మూడు దఫాలుగా కోదాడ మున్సిపల్ చైర్మన్ పదవి మహిళల కే దక్కటం గమనార్హం. మొదటి మున్సిపాలిటీ ఎన్నికలలో బీసీ మహిళ చైర్మన్గా ఎన్నిక కాగా, రెండవసారి సైతం బీసీ మహిళ నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించగా చివరి సంవత్సరం కమ్మ సామాజిక వర్గానికి చెందిన మహిళ చైర్మన్గా విధులు నిర్వహించింది. ఈసారి జనరల్ మహిళకు కేటాయించబడిన ఈ స్థానంలో కోదాడ మున్సిపాలిటీలో రసవత్తరమైన పోరు జరగడానికి అవకాశం ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈసారి ఎన్నికలలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఒకరు, కమ్మ సామాజిక వర్గం నుంచి ఒకరు, బీసీ సామాజిక వర్గం నుండి ఒకరు, వెలమ సామాజిక వర్గం నుండి ఒకరు తీవ్రంగా పోటీ పడుతున్నట్లు సమాచారం. కోదాడ మున్సిపాలిటీ ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి. రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల మనసులో ఏముందోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న క్రమంలో నాటి శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ చైర్మన్ అభ్యర్థిని ముందుగానే ప్రకటించడం జరిగింది . ఈ ఎన్నికలలో ఏ సామాజిక వర్గానికి చైర్మన్ అభ్యర్థిని స్థానిక ఎమ్మెల్యే ప్రకటిస్తారో వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ కోదాడలో పురపోరు రసవత్తరంగానే ఉండనుంది. కౌన్సిలర్ల విషయానికి వస్తే 35 స్థానాలలో 18 స్థానాలు జనరల్ కేటగిరీకి కేటాయించగా, ఎస్సీలకు 5, ఎస్టీలకు రెండు, బీసీలకు పది స్థానాలు కేటాయించబడ్డాయి. వార్డులలో కౌన్సిలర్ల అభ్యర్థులను నిర్ణయించడం కూడా కొంత అధికార పక్షానికి ఇబ్బందిగానే ఉండొచ్చని పట్టణ ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టీఆర్ఎస్ పార్టీ నుండి గత ఎన్నికలలో గెలిచిన కౌన్సిలర్లు కొద్దిమంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులు, టిఆర్ఎస్ నుండి వచ్చిన నాయకులు ఒకే వార్డులో అడిగే సందర్భాలు ప్రస్తుత ఎన్నికలలో ఎక్కువగా ఉన్నాయి. మొదటినుండి కాంగ్రెస్ లో కొనసాగుతున్న నాయకులకు టిఆర్ఎస్ నుండి వచ్చిన నాయకులకా అనేది ప్రజల మనసులలో మెదులుతున్న ప్రశ్న. మంత్రి, ఎమ్మెల్యే ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని ప్రజలలో, నాయకులలో ఆసక్తి నెలకొంది. సీట్ల కేటాయింపు, గెలుపు ఓటములు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాలి.

## నడిగూడెం లో సీఎం కప్ ప్రారంభం



నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త :

క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయటమే సీఎం కప్పు క్రీడల ప్రధాన ఉద్దేశం అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 17 నుండి 22వ తేదీ వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో భాగంగా గ్రామ స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు సీఎం క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు కాసాని మాధవి గోపీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాతకోట్ల నాగరాజ్, చింతల రమేష్, క్రీడాకారులు ఆకాష్, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి

ి మోటకొండూర్, జనవరి 17, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ దశదినకర్మ కార్యక్రమంలో మాజీ డి సి సి బి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శనివారం పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాల్ద లింగం, సదాశివుడు జీవిలికపల్లి వెంకటేష్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరు లు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోండి



తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త

పశువులకు చికిత్స అందించడం కోసం ఏర్పాటు చేసిన శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం తల్లాడలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నోరు లేని జీవుల కోసం పశు వైద్య సిబ్బంది గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిబిరాల్లో వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా సూడు కట్టని ఎదకు రాని గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స అందజేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, గోపాలమిత్రలు ఐ. పవన్, జి. రమేష్, సిబ్బంది నాగరాజు, చొక్కారావు, ఏడుకొండలు, సూపర్వైజర్ శివకృష్ణ పాల్గొన్నారు.

## గాయపడ్డ నాయకుడిని పరామర్శించిన నాయకులు

తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన బిజేపి నాయకుడు ఎల్లంకి సుధాకర్ను శనివారం నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు, దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్రావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణయ్య, పద్మావతి, దొడ్డా చిన్న శ్రీను, మారెళ్ళ దేవేందర్, చీకటి వెంకటేశ్వర్లు, గొర్ల మోహన్రెడినడ, పేరసాని నరసింహారావు, చీకటి నాగేశ్వరరావు, బండి శ్రీను, కందుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం లో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీఆర్పీ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ అధ్యక్షుడు పూతల నవీన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేసి మానవతా సేవను చాటారు. తదుపరి భూపాలపల్లి టౌన్లో అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, పార్టీ నాయకులతో కలిసి నినాదాలు చేస్తూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఎల్లవేళలా ప్రజల సేవకే తాము అంకితమని, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం తీన్మార్ మల్లన్న నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ గడపగడపకు పార్టీ నినాదాన్ని తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## నేడు రామలింగేశ్వర స్వామి ఆలయంలో హోమం

చండూరు రూరల్,జనవరి17,ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ విశ్వ వసు నామ సంవత్సర పుష్యమాస బహుళ అమావాస్య సందర్భంగా ఆదివారం ఆలయంలో గణపతి పుణ్య వాచనము, రుద్రాభిషేకము,రుద్ర హోమం,మృత్యుంజయ హోమం,నవగ్రహాలహోమం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి,ధర్మకర్తలు బోయపల్లి రాములు,కురుపాటి వెంకటమ్మ, జిల్లా నరసింహ,కారువంగ నరసింహశర్మ,ఆలయపూజారులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు,

చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త :

చట్టాన్ని అతిక్రమించి, బ్లాక్ మెయిల్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ మల్లేష్ హెచ్చరించారు. గత ఏడాది నవంబర్ చివరి వారంలో మండల కేంద్రంలో శివాజీ విగ్రహం వద్ద తమ పోలీసు లు వాహనాల తనిఖీ చేపట్టారని, సమయంలో మోటార్ సైకిల్పై వచ్చిన మోత్కూరు నగేష్ ని ఆపి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా, 473 రీడింగ్ తీవ్ర స్థాయిలో వచ్చిందని తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 5 లీటర్ల గుడుంబా లభ్యమైందని సిఐ మల్లేష్ తెలిపారు. .

## అంబేద్కర్ యూత్ కి డప్పులు అందజేత

మోటకొండూర్, జనవరి 17 ప్రభాతవార్త:



మండలంలోని కాటేపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ కు గ్రామ వాసి భూరెడ్డి రేణుక జనమేజయరెడ్డి శనివారం డప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల బిక్షపతి, గంధమల్ల స్వామి ,గంధమల్ల చంద్రయ్య,గంధమల్ల మదార్ ,గంధమల్ల నరసింహ, గంధమల్ల పాపాయ్య,గంధమల్ల రవి ,గంధమల్ల రాజు, గంధమల్ల ఉప్పలస్వామి, గంధమల్ల శ్రీను ,గంధమల్ల సురేష్ , మహంకాళి ఉప్పలయ్య, మహంకాళి మధు, గంధమల్ల అశోక్, గంధమల్ల మహేష్ ,గంధమల్ల శంకర్ ,గంధమల్ల మల్లేష్ ,చిన్నా ,శ్రీకాంత్ ,నవీన్, నరేష్, శివ ,ప్రశాంత్ ,ప్రవీణ్ ,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త

11కెవి ఇండస్ట్రీయల్ ఫీడర్లో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 11.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈఈ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని అన్ని పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చపశారు.

## గృహ జ్యోతిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామపంచాయతీలో ప్రభుత్వ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న గృహజ్యోతిలో భాగంగా వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు వెలిశాల గ్రామపంచాయతీ యందు సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యుత్ ఏడి శ్రీనివాస్ మరియు ఏ ఈ గిరిబాబు రైతు సోదరులకు వినియోగ గ్రీటింగ్ కార్డ్స్ అందించారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కు గ్యాస్ నిరుపేదలకు రేషన్ కార్డు సన్నబియ్యం అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మనమందరము అండగా ఉండి జరగబోయే ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, భీమ్లా లైన్ మెన్, గ్రామ నాయకులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పీర్లకొట్టం బజార్ కబడ్డీ టీం,బెస్ట్ ఫ్రెండ్స్ యూత్..

**నూతనకల్. జనవరి 17..ప్రభాతవార్త**



..సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన గ్రామీణ క్రీడల్లో సత్తా చాటిన క్రీడాకారులకు నిర్వాహకులు బహుమతులు అందచేశారు. కాగామండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో,పీడీఎస్ యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో రెండు వేరు వేరుగా క్రీడలు నిర్వహించారు. ఈ మేరకు పీర్లకొట్టం బజార్ టీం రెండు చోట్ల విజేతలుగా నిలిచారు. రెండుచోట్ల ద్వితియ బహుమతి అందుకున్నట్లు టీం సభ్యులు తెలిపారు. విజేతలకు నిర్వహన కమిటీ తరుపున షీల్డ్ తో పాటు ప్రైజ్ మనీని అందచేశారు. ఈ సందర్భంగా విజేతలకు వచ్చిన రూ.5000 ప్రైజ్ మనీని ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన గుణగంటి పరమేష్ కు అదించి మానవత్వం చాటుకున్నారు. మానవత్వం చాటుకున్న పీర్లకొట్టం బజార్ కబడ్డి టీంను గ్రామస్థులు అభినందించారు. అదే గ్రామానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పరమేష్ పరిస్థితిని గ్రహించి యూత్ తరఫున 10,000 రూపాయలు నగదును ఆర్థిక సహాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా పరమేష్ కు భవిష్యత్తులో కూడా తాము అండగా ఉంటామని కృత్రిమ కాలు ఏర్పాటుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ టీం సభ్యులు పుసులు మహేష్, రేసు మహేష్, వెల్మకంటి గణేష్, శిగ మహేష్, బిక్కి సతీష్, పిల్లి మనోజ్, పులుసు ఉమేష్, కారుపోతుల సాయిమంజున్, బొలగాని ఉదయ్, బొలగాని ప్రణయ్, బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మళ్ళింపుకు ముమ్మర చర్యలు

**మిర్యాలగూడ, జనవరి 17 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపీ నుంచి హైదరాబాద్ కి తరలి వెళ్తున్న ట్రాఫిక్ మళ్లింపుకి మిర్యాలగూడ పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నుంచి వాహనాల మళ్ళింపు ప్రారంభించారు. చిట్యాల వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతుండడం తో పాటు పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసినట్లు డీ ఎస్పీ పేర్కొన్నారు. ఏపీ లోని గుంటూరు, పిడుగురాళ్ళ తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను మిర్యాలగూడ నుంచి మల్లేపల్లి మీదుగా హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి ఓ ఆర్ ఆర్ చేరిన వాహనాలు సిటీ నలుదిక్కులకు సులభంగా చేరుకోవచ్చున్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించి సురక్షి తంగా తమ గమ్యం చేరుకోవాలని కోరారు. వాహనాల మల్లింపుకు సీఐలు నాగభూషణ రావు, జెట్టి సోమనర్సయ్య యాదవ్, పీ ఎన్ డీ ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్ ల బృందం పకడ్బంధి పర్యవేక్షణ చేపట్టినట్లు డీ ఎస్పీ రాజశేఖర్ రాజు పేర్కొన్నారు.

## జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహణ.

**.నూతనకల్.. జనవరి 17 ప్రభాతవార్త..**

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఎర్ర పహాడ్ తలసింగారం గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జన ఆరోగ్య సమితి (జే ఏ ఎస్) సమావేశాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గాజుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆరు ఉప కేంద్రాల పరిధిలో లభించే ఆరోగ్య సేవలు, చేపట్టే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసరాల గురించి, ఆరోగ్య కేంద్రంలో సేవల అభివృద్ధికి తగిన సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, చిల్పకుంట్ల సర్పంచ్ అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య, తలసింగారం సర్పంచ్ జటంగి



నాగలక్ష్మి  ్మ గణేష్ యాదవ్ ఎర్రబాడు సర్పంచ్ గార్డుల లింగరాజు యాదవ్ బక్క హేమల తండా సర్పంచ్ కృష్ణా నాయక్ మండల వైద్యాధికారి ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరన్ నాయక్, మండల అధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంల కోమిరెల్లి యాదవ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీ-షర్ట పంపిణీ

**జాజిరెడ్డిగూడెం, జనవరి 17 (ప్రభాతవార్త):**




జాజిరెడ్డిగూడెం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్లంల కోమిరెల్లి యాదవ్, ఆయన కుమారుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ సతీమణి మీనా కలిసి టీ-షర్ట పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లంల కోమిరెల్లి యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వం, పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, మండల విద్యాధికారి బాలు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు విమల, పోలేబోయిన కిరణ్, వార్డు సభ్యులు బొల్లం సైదులు, కుంభం రామ్మూర్తి, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. టీ-షర్ట పంపిణీ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామస్తులు అభినందించారు. ఎల్లంల కోమిరెల్లి యాదవ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీ-షర్ట పంపిణీజాజిరెడ్డిగూడెం, జనవరి 17 (ప్రభాత వార్త): జాజిరెడ్డిగూడెం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్లంల కోమిరెల్లి యాదవ్, ఆయన కుమారుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ సతీమణి మీనా కలిసి టీ-షర్ట పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లంల కోమిరెల్లి యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వం, పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, మండల విద్యాధికారి బాలు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు విమల, పోలేబోయిన కిరణ్, వార్డు సభ్యులు బొల్లం సైదులు, కుంభం రామ్మూర్తి, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. టీ-షర్ట పంపిణీ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సత్యం జన్మదిన వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, జనవరి 17(ప్రభాతవార్త)**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం జన్మదినాన్ని సందర్భంగా శుక్రవారం రాత్రి రజక సంఘ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ జిల్లా నాయకులు తాడూరి యాదగిరి, మురళి అక్కెనపల్లి, సత్యనారాయణ వెంకన్న, నరేష్ సతీష్, ఆమనగంటి నాగరాజు, నెల్లుట్ల శేఖర్ తదితరులు హాజరై హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## టీఆర్పి కార్యాలయం లో ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు



**సూర్యాపేట టౌన్, జనవరి 17, ప్రభాతవార్త**

:బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష  ్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం టిఆర్పి రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని టీఆర్పీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వట్టె జానయ్య యాదవ్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహు జనుల కు రాజ్యాధికారం సాధించటం కోసమే టిఆర్పి ఏర్పడిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటిచేసి ఘన విజయం సాధించారని, అలాగే ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు జనరల్ స్థానంలో పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ఎమ్మెల్సి తీన్మార్ మల్లన్న అనేక ప్రజా సమస్యలపై ఉద్యోగుల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై శాసనమండలి లో నిరంతరము ప్రశ్నిస్తున్నారని బహుజనులకు అండగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవడానికి అందరం ఐకమత్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 12 వార్డుల వారీగా రిజర్వేషన్ల జాబితాను అధికారికంగా మున్సిపల్ కమిషనర్ వేణు ..ప్రకటించారు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 17 నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వార్డుల వారీ రిజర్వేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వేణు ఒక ప్రకటనలో ప్రకటించారు అనంతరం శనివారం ఆయన రిజర్వేషన్ల తుది జాబితాను విడుదల చేశారు, 12 వార్డులకు సంబంధించి జనాభా ప్రాతిపదికన, నిబంధనల ప్రకారం ఎన్నికల కమిషనర్ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు వెల్లడించారు, ఈసారి నందికొండ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ జనరల్ కు కేటాయించడ మైనది పేర్కొన్నారు, ప్రతి వార్డులోనూ సామాజిక సమతుల్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని పేర్కొన్నారు. వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలుమున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి 1వ వార్డు జనరల్ మహిళా, 2వ వార్డు బి.సి మహిళా, 3వ వార్డు జనరల్, జనరల్, 4వ వార్డు జనరల్ మహిళా 5వ వార్డు ఎస్.సి జనరల్ 6వ వార్డు ఎస్.టి జనరల్, 7వ వార్డు జనరల్ మహిళా, 8వ వార్డు బి.సి మహిళా, 9వ వార్డు జనరల్ జనరల్, 10వ వార్డు జనరల్ మహిళా, 11వ వార్డు బి.సి జనరల్, 12వ వార్డు ఎస్.సి మహిళా, ఈ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు తెలిపారుఈ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కమిషనర్ సూచించారు, చూడాలి అని ఆయన కోరారు.